INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

బుధవారం 24.07.2024

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 32 | సంచిక -161 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00

అవినీతికి ఆస్కారం లేకుండా పని చేస్తాం

- తప్పు చేస్తే జనసేన వారిపైనా చర్యలు ఉంటాయి
- నేను తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్ర భవిష్యత్తు, ఏపీ పునర్ నిర్మాణం కోసం జనసేన పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారని, వారందరి స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లామని పిలుపునిచ్చారు.

"వైసీపీ పాలనతో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతోపాటు పోలవరం, అమరావతి ఆగిపోయాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయి. సహజ వనరులు దోపిడీకి గురయ్యాయి. పెట్టుబడులు కూడా రాకుండా చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు వంటి సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడి ఆధ్వర్యంలో కలిసి పనిచేస్తాం. ఎవరూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దు. అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలి. తప్పు చేస్తే జనసేన వారిపైనా చర్యలు ఉంటాయి. నేను తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి" అని పవన్ అన్నారు.

రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు..

- కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధానికి ధన్యవాదాలు
- రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు
- వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు
- ఆర్థిక ఇబ్బందుల వల్ల బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి
- గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు
- ఈ ఎన్నికల ఫలితాలు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు
- రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళ్తాం
- మరో 3 శ్వేతపత్రాలు విడుదల చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామను ఏపీ ప్రజల తరపున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్టు సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.

రాష్ట్రవిభజన తర్వాత గత ఐదేళ్లవైసీపీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ -బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లోని నోడ్లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ - చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్ లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి : శాసనసభలో సీఎం

రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల వల్ల బడ్జెట్ కూడా పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రెండు నెలల సమయం తీసుకుని రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు వచ్చామని తెలిపారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. "పీవీ ఆర్థిక సంస్కరణలు దేశంలో పెనుమార్పులకు నాంది పలికాయి. విజన్ 2020 తయారు చేశాక అభివృద్ధి ప్రారంభించాం. నాడు ఐటీకి ప్రాధాన్యమిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో బ్రహ్మాండంగా అభివృద్ధి సాధ్యమైంది. ఇవాళ తెలుగువాళ్లు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కనిపించే పరిస్థితి వచ్చింది. తెలుగువారు అంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారు.

క్లిష్ట సమయంలో ఓటు చీలకూడదనే ఒకే ఒక ఉద్దేశంతో పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా, జనసేన కలిసి పనిచేస్తాయని మొదటగా పవన్ చెప్పారు. ఇద్దరం కలిసిన అనంతరం భాజపా కూడా ముందుకొచ్చింది. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు నరకం చూశారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల ఫలితాలు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవరకు సమష్టిగా ముందుకెళ్తాం.

అమరావతిని సర్వ నాశనం చేశారు. రాజధాని కలను చంపేశారు. అమరావతి దేవతల రాజధాని.. అలాంటిది నిన్నటి వరకు ఏమైందో మనం చూశాం. కేంద్ర ప్రభుత్వం రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చి బడ్జెట్లో రూ. 15వేల కోట్లు కేటాయించింది. అమరావతికి మళ్లీ మంచిరోజులు వచ్చాయనే ఆశ అందరిలో కనిపిస్తోంది. రాజధాని నిర్మాణం పూర్తయి ఉంటే దాదాపు రెండు..మూడు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపద వచ్చి ఉండేది. ఈ రోజు అప్పులు చేయాల్సిన అవస్థ తీరేది. తెదేపా హయాంలో ఏపీ జీవనాడి పోలవరం 72శాతం పూర్తయింది. 2020-21 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారు. కావాలని కాంట్రాక్టర్లను, అధికారులను మార్చడం.. రివర్స్ టెండరింగ్కు వెళ్లడం చేశారు. పోలవరాన్ని సాధ్యమైనంత తొందరలోనే పూర్తి చేస్తామని బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్దిష్టమైన హామీ ఇచ్చారు. మన స్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

మరో 3 శ్వేతపత్రాలు విడుదల చేస్తాం..

వివేకా హత్య కేసు అనేక మలుపులు తిరిగింది. హత్య జరిగాక ఘటనాస్థలికి సీఐ వెళ్లారు. సీబీఐకి విషయం తెలపడానికి ఆయన సిద్ధపడ్డారు. కానీ, ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసి సీఐకి పదోన్నతి ఇచ్చింది. విచారణాధికారిపై కేసు పెడితే హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే పరిస్థితి. నేరస్థుడే సీఎం అయితే పోలీసులు కూడా వంత పాడే పరిస్థితి. వివేకా హత్య కేసు నిందితుల అరెస్టుకు వెళ్లిన సీబీఐ సిబ్బందే వెనక్కి తిరిగి వచ్చారు. హు కిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు త్వరలోనే జవాబు వస్తుంది. ప్రభుత్వ ఆదాయం ఐదేళ్లలో దోపిడీ జరిగింది. ఇసుక, మద్యం వంటివి రూ.లక్షల కోట్ల మేర దోపిడీ జరిగాయి. అసమర్థ నిర్ణయాలతో అభివృద్ధి లేక ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. 2019 నుంచి రాష్ట్ర వృద్ధిరేటు పడిపోయింది. మూలధనాన్ని 60 శాతం మేర తగ్గించారు. జలవనరులపై 56శాతం, రోడ్లపై 85 శాతం మూలధనం తగ్గింది. రాష్ట్రంలో తప్పకుండా రోడ్లను బాగు చేస్తాం. రేపటి నుంచి మరో 3 శ్వేతపత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

అమరావతికి రూ.15వేల కోట్లు

- అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు
- బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి వున్నామని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మంగళవారం పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి%%% ఎన్డీఏ కీలక భాగస్వామ్య పక్షాలకు కొన్ని వరాలు ప్రకటించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15వేల కోట్లు ప్రకటించారు. అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు అందిస్తామని ప్రకటించారు. అలాగే, పోలవరం సత్వర నిర్మాణానికి సాయం, రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం అభివృద్ధికి నిధులు, పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం, గ్రామీణా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని బడ్జెట్ లో హామీ ఇచ్చారు. విశాఖ- చెన్నై-ఓర్వకల్లు- బెంగళూరు పారిశ్రామిక కారిడార్లకు నిధులు అందిస్తామని అన్నారు.

కాగా, ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా వున్న బీహార్ కు కేంద్రం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. బీహార్ కు న్యూ అమృతసర్- గయా ఎక్స్ ప్రెస్ వే ప్రకటించారు.

బాధితులకు బాసటగా... టీడీపీ ప్రజా దర్బార్

- వెల్లువలా తరలి వచ్చిన వైసీపీ అరాచక పాలనా బాధితులు
- సమస్యలతో వచ్చిన వారికి మంత్రి కొల్లు రవీంద్ర తక్షణ పరిష్కారం
- తప్పుడు కేసులు, సమస్యలపై అధికారులకు ఫోన్
- ప్రశ్నిస్తే కేసు అనేలా గత పాలన సాగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర

2లో

పోలవరం, అమరావతికి మంచి రోజులు..

- వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత..
- బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామం..
- - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2లో

100 రోజుల్లో 100 అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు

- మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్రంలో 100 రోజుల్లో 100 అన్న క్యాంటీన్‌లను ఏర్పాటయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. మంగళవారం రాజధాని అమరావతి లో సిఆర్‌డిఎ కమిషనర్ కాటమనేని భాస్కర్ , స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి పర్యటించారు. అమరావతి స్మార్ట్ సిటీలో భాగంగా నిర్మిస్తున్న పలు భవనాలను, వెంకటపాలెంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడి, ఈ-హెల్త్ సెంటర్, మందడంలో అంగన్వాడీ భవనాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణాల పురోగతిపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిందని, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సర్వ నాశనం చేసిందని అన్నారు. శాఖలవారీగా చేసిన కేటాయింపులను కూడా ఇతర అవసరాలకు ఖర్చు పెట్టేసిందని చెప్పారు. గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడి అమరావతిని నాశనం చేసిందన్నారు. వీలైనంత త్వరగా అమరావతి ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకెళుతున్నామని చెప్పారు. రాజధానిలో 17 అంగన్వాడీ సెంటర్లు,16 ఈ హెల్త్ సెంటర్లు,14 పాఠశాలలు, అన్ని నదుపాయాలతో కూడిన శ్మశాన వాటిక నిర్మిస్తున్నామన్నారు. వచ్చే నెలాఖరులోగా ఈ భవనాలన్నీ పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చామని చెప్పారు. ఆగస్టు నెలాఖరుకు అన్నీ పూర్తి చేసి ముఖ్యమంత్రితో ప్రారంభం చేయిస్తామని మంత్రి చెప్పారు. వంద రోజుల్లో కనీసం వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించేలా చర్యలు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో సిఆర్‌డిఏ అడిషనల్ కమిషనర్ కట్ట సింహాచలం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ

- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ దెబ్బతింది
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం
- తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఒక పద్ధతి ప్రకారం అన్నీ చేస్తాం
- తొలి ఏడాదిలో కేజీ టు పీజీ వ్యవస్థ ప్రక్షాళన చేపడతాం
- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ చేయిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. శాసనసభ రెండోరోజు సమావేశాల్లో భాగంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. పలువురు సభ్యులు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం చేపట్టిన 'నాడు- నేడు' పనుల్లో భారీగా అవినీతి జరిగిందని టీడీపీ ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, ఏలూరి సాంబశివరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

'నాడు-నేడు'లో పెద్ద ఎత్తున దోపిడీ

ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ... 'నాడు-నేడు' ద్వారా అద్భుతాలు జరిగినట్లు వైసీపీ నేతలు ప్రచారం చేసుకున్నారని.. కానీ పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని ఆరోపించారు. తమకు కావాల్సిన వాళ్లకు టెండర్లు కట్టబెట్టారన్నారు. తన నియోజకవర్గం పొన్నూరులో పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. పాత భవనాలకే రంగులు వేసి బిల్లులు పెట్టారన్నారు. స్కూళ్లలో బాగున్న నాపరాయి ఫ్లోరింగ్ తీసివేసి గ్రానైట్ వేశారని.. దీనికోసం అంచనా వ్యయం పెంచి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. పనులు అయ్యాక కూడా పాఠశాలల్లో టాయిలెట్లు ఘోరంగా ఉన్నాయన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని కోరారు.

ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ... వైసీపీ నేతలనే కాంట్రాక్టర్ల అవతారం ఎత్తించారన్నారు. చాలా చోట్ల పనులు చేపట్టి కూడా స్కూళ్లను మూసివేయించారని.. ఇది దారుణమన్నారు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ఈ వ్యవస్థను గాడిలో పెడతారనే నమ్మకం అందరికీ ఉందని చెప్పారు.

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ దెబ్బతింది

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని తెలిపారు. 'నాడు-నేడు'పై ప్రభుత్వం విచారణ చేపడుతుందన్నారు. గతంలో నాసిరకం పనులు ఎందుకు చేపట్టారు? పనులు ఎందుకు సరిగా జరగలేదు? అనే అంశాలపై ఆరా

2లో

టీటీడీలో అక్రమార్కులపై చర్యలు

- దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): టీటీడీలో అక్రమాలపై మండలిలో చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం శాసనమండలిలో సమాధానం ఇచ్చారు. టీటీడీలో అక్రమాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించామన్నారు. ప్రాథమిక నివేదిక వచ్చిందని.. ప్రస్తుతం విచారణ జరుగుతోందని వెల్లడించారు. పూర్తి స్థాయి నివేదిక తర్వాత అధికారులు, అనధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

టీటీడీలో గత ఐదేళ్లలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయని మంత్రి చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 1300 కోట్లు ఆదాయం వచ్చిందని.. 1000 కోట్లు బ్యాంక్స్‌లో డిపాజిట్ చేశామని చెప్పారు. రూ. 300 కోట్లు గోవిందరాజు సత్రం పునర్నిర్మాణం కోసం కేటాయించామన్నారు. ఈ పనుల్లో టెండర్లు కూడా లోపాలతో ఉన్నట్టు తెలుస్తోందని.. దేవుడి సొమ్ము దొంగలు పాలు అన్నట్టు గత పాలకుల విధానం ఉందన్నారు. స్విమ్స్, బర్డ్స్ ఆసుపత్రుల నిర్వహణ కూడా వదిలేశారని ఆరోపించారు. పవిత్ర టీటీడీలో గంజాయి, రాజకీయ నినాదాలు మార్మోగాయన్నారు.

అంతకుముందు టీటీడీ లెటర్స్‌పై మండలిలో ఆసక్తికర చర్చ జరిగింది. ఎమ్మెల్సీలను ఎమ్మెల్యేల మాదిరి సమానంగా చూడాలని ఎమ్మెల్సీలు లక్ష్మణ రావు, రవీంద్ర, వేంకటేశ్వర రావు కోరారు. ఇప్పటి వరకు నాలుగు రోజులు లెటర్‌కు 6 మందికి దర్శనం అనుమతి ఇచ్చారని ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. వారంలో ఆరు రోజులకు లెటర్‌కు 10 మందికి దర్శనానికి అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్సీలు కోరారు. ఎమ్మెల్యేలతో సమానంగా తమకు సముచిత టీటీడీ అధికారులు గౌరవం ఇవ్వాలని ఎమ్మెల్సీలు కోరారు. ఇది పెద్దల సభ అని ఎమ్మెల్యేల కంటే ఎక్కువ అడగాలని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు అన్నారు. టీటీడీ లెటర్స్ విషయంలో తాను కూడా ఇబ్బంది పడినట్టు సభలో మంత్రి ఆనం చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది తన లెటర్‌కు అనుమతి ఇవ్వని అనుభవం తనకు ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. టీటీడీ లెటర్లపై సభ్యుల లేవనెత్తిన అంశంపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సమాధానం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎంపీ పురందేశ్వరి

పొలిటికల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, బీజేపీ ఎంపీలతో కలిసి ఆమె మాట్లాడారు. " ఏపీలో వెనుకబడిన జిల్లాలకు కేంద్ర సాయం అందిస్తోంది. రాయలసీమలోని నాలుగు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ఏడాదికి రూ. 50 కోట్లు చొప్పున ఇస్తున్నారు. ఈ ఏడింటితో పాటు వెనుకబడిన ప్రకాశం జిల్లాను కూడా కలిపారు. మొత్తం రాష్ట్రంలోని 8 జిల్లాలకు సహకారం అందిస్తున్నారు. నాడు, నేడు, రేపు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని విధాలుగా సహకరిస్తుంది. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సహకరిస్తున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ. 269 కోట్లు కేటాయించారు" అని పురందేశ్వరి తెలిపారు.

'నాడు-నేడు' పనులపై సమగ్ర విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తీస్తామన్నారు. "ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తాం. అందుకే మెగా డీఎస్సీ వేశాం. ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుతాం. వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయులను అన్నిరకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యావ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఒక పద్ధతి ప్రకారం అన్నీ చేస్తాం. తొలి ఏడాదిలో కేజీ టు పీజీ వ్యవస్థ ప్రక్షాళన చేపడతాం" అని లోకేష్ తెలిపారు.

ఏలూరు కాల్వలో నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ మృతదేహం లభ్యం

పశ్చిమగోదావరి (జర్నలిస్ట్ ఫైల్): గత కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండల వెంకట వెంకటరమణ మృతదేహాన్ని మంగళవారం ఉదయం ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది. ఏలూరు కాల్వలో తూటికాడ మధ్య ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని వెంకటరమణ మృతదేహంగా పోలీసులు నిర్ధారించారు. దీంతో ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది. ఆయన మృతదేహాన్ని ఎస్డీఆర్ఎఫ్ బృందం బయటకు తీసేందుకు ప్రయత్నిస్తోంది.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

గుంటూరు, పెదకాకాని (జర్నలిస్ట్ ఫైల్): పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉప్పలపాడు గ్రామానికి చెందిన మృతుడు నక్క గోపాలకృష్ణ (38) రోడ్డు దాటు సమయంలో అజాగ్రత్తగా తెనాలి నుండి గుంటూరు వైపు వస్తున్న లారీ ఉప్పలపాడు వద్ద ఢీకొనడంతో రెండు చక్రాల మధ్య ఇరుక్కొని మృతి చెందినట్లు తెలిపారు. అతనికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సిఐ కే వీరస్వామి తెలిపారు.

ఉద్యోగుల 12 నెలల కష్టానికి ప్రతిఫలం 11 నెలల జీతమే !

- కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగులకు వ్యతిరేకంగానూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి
- గత 11 సంవత్సరాల గా ఒకే స్లాబులతో ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం.
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మరియు వేతన జీవుల పట్ల ఎలాంటి కనికరం లేకుండా కఠినంగా వ్యవహరిస్తుందని ఈ ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా వేతన జీవులకు వ్యతిరేకంగా ఉన్నాయనేలా వ్యవహరిస్తున్నాయని వేతనజీవిల తన 12 నెలల కష్టం 11 నెలల జీతంతో సరిపెట్టే లా కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను విధానాలు ఉన్నాయని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు ప్రకటనలు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐశ్వర్యవంతుడు కాదనే సత్యాన్ని ఎప్పుడు పాలకులు తెలుసుకుంటారో అర్థం కావట్లేదని, పేదరికంలో పుట్టి ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగం సంపాదిస్తే సొంతంగా ఇంటిని నిర్మించుకోవడానికి కూడా ప్రభుత్వం సహకారం ఉండట్లేదన్నారు. ఆదాయపు పన్ను నుంచి వెసులుబాటుకోవడం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. పాత పన్ను స్లాబుల్లో ఎలాంటి మార్పులు లేకుండా ఉండటం అంటే సిపిఎస్ ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగినట్లేనన్నారు.

10 సంవత్సరాల క్రితం సిపిఎస్ ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లో 50 వేల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అది కూడా లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ఆదాయ పన్ను విధానాన్ని చూస్తే ఉద్యోగులందరూ తాము సంపాదించిన మూడు లక్షల తదుపరి ప్రతి రూపాయికి పన్ను చెల్లించాలి అనేటట్లుగా ఉందని ఇది విచారకరమన్నారు. ప్రతి ఉద్యోగి తన జీవితంలో ప్రతినెల 10% ప్రత్యక్ష పొన్నుగా చెల్లించాల్సి వస్తుందని, అదే సిపిఎస్ ఉద్యోగ అయితే తన కాంట్రిబ్యూషన్ తో పాటు సుమారుగా 20% తిరిగి చెల్లించాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగికి ఉండటానికి ఒక గృహము తన పిల్లల చదువు కు అయ్యే ఖర్చు తన సంపాదనలో అధిక శాతం ఉంటుందని కుటుంబ ఖర్చులు పోను పై వాటికి మినహాయిస్తే ఉద్యోగికి మిగిలేది ఏమీ లేదని పేర్కొన్నారు. సిపిఎస్ ఉద్యోగులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఈ బడ్జెట్లో ఎలాంటి ఊరటా లేదని, కనీస పెన్షన్ ,ఆసరా పెన్షన్ కంటే తక్కువగా వస్తుంటే ఆ పెన్షన్ కోసం తన కాంట్రిబ్యూషన్ గా 10% ప్రతినెలా ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సిన అవసరం ఏంటో అర్థం కావట్లేదని ప్రతి ఉద్యోగి భావిస్తున్నారని అన్నారు. సామాన్య ఉద్యోగులు గురించి గత పది సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం కనీసం ఆలోచన కూడా చేయలేదని విచారం వ్యక్తం చేశారు.

సచివాలయాల్లో ఆధార్ శిబిరాలు

నకరికల్లు (జర్నలిస్ట్ ఫైల్) : మండలంలోని నకరికల్లు-1, గుండ్లపల్లి-1, చేజర్ల సచివాలయాల్లో ఆధార్ శిబిరాలు నిర్వహించబడునని సోమవారం నుండి శుక్ర వారం వరకు ఆయా సచివాలయాల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోదలిసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు బహిరంగ మలవిసర్జన నిర్మూలన గురించి అవగాహన గ్రామసభలు గామ పంచాయితీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాధితులకు బాసటగా... టీడీపీ ప్రజా దర్బార్

- వెల్లువలా తరలి వచ్చిన వైసీపీ అరాచక పాలనా బాధితులు
- సమస్యలతో వచ్చిన వారికి మంత్రి కొల్లు రవీంద్ర తక్షణ పరిష్కారం
- తప్పుడు కేసులు, సమస్యలపై అధికారులకు ఫోన్
- ప్రశ్నిస్తే కేసు అనేలా గత పాలన సాగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ప్రశ్నిస్తే కేసు, ఎదురిస్తే దాడి అనేలా సాగిన జగన్ రెడ్డి అరాచకాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డితో కలిసి ప్రజాదర్బార్‌లో పాల్గొన్నారు. వందలాదిగా తరలి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వ అరాచక పాలనా బాధితులతో మాట్లాడారు. వారి నుండి వినతులు స్వీకరించారు. ఎక్కువగా భూ అక్రమాలు, గనులు మైనింగ్ దోపిడీలపైనే ఫిర్యాదులు రావడంపట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తప్పులు చేసి తిరిగి కేసులు పెట్టినట్లు పలుబురు బాధితులు పేర్కొనడంతో అధికారులతో మాట్లాడారు.

భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురికి చెందిన మహిళ గల్ఫ్ దేశాల్లోని మస్కట్ ఉద్యోగం కోసం వెళ్లి గత ఏడాదిగా అక్కడే చిక్కుకుపోయింది. ఆమెను తిరిగి స్వస్థలానికి రప్పించేందుకు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలతో మాట్లాడి సమస్య వివరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లకు చెందిన కోమరగిరి శివమ్మ రెండో కుమారుడిని ఆమె కోడలు తన ప్రియుడితో కలిసి హత్య చేయించింది. కేసు నమోదు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తుండడంతో పల్నాడు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడి కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు.

పాలకొండ నియోజకవర్గం పరిధిలోని భామిని మండలి బాలేరు గ్రామ పంచాయతీలో వైసీపీ నాయకులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఏపీ నుండి ఇసుక ఒడిశాకు తరలించి అమ్ముకుంటున్నారు. దాన్ని ప్రశ్నించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకుడు గోవిందరావు, అతని భార్య, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కు విషయం వివరించి అక్రమ ఇసుక తరలింపు అడ్డుకోవాలని, అక్రమ కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదే సమయంలో నామినేటెడ్ పదవుల కోసం వచ్చిన పార్టీ కార్యకర్తల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని, కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ఎప్పుడూ ప్రజల కోసమేనని మరోసారి నిరూపించుకున్నారన్నారు.

మంత్రులు ఎన్ని పనులున్నా, ఎంతటి సమస్యల్లో ఉన్నా ప్రతి రోజూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని నిర్ణయించడం ప్రజల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శన అన్నారు. ఇక్కడకు వచ్చిన వారిలో ఎక్కువ మంది అక్రమ కేసుల బాధితులే ఉన్నారని, జగన్ రెడ్డి ఎంతగా కక్ష సాధింపులకు పాల్పడ్డారో ఇది నిదర్శనం అని వచ్చిన వారితో పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడానికే తాము ఉన్నామని, నిత్యం వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టితో పని చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

పోలవరం, అమరావతికి మంచి రోజులు..

- వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత..
- బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభ పరిణామం..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వంలో పోలవరం, అమరావతికి మంచి రోజుల ు వచ్చాయని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు శుభపరిణామమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

రాష్ట్ర రైతాంగం కలల ప్రాజెక్టు పోలవరానికి ఆర్థిక తోడ్పాటు, నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు కేటాయించడం, వెనుకబడిన ప్రాంతాలకు - రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం పట్ల ఎన్డీఏ ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి అచ్చెన్నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.

గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన, ప్రజల సమస్యల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ఈ కేటాయింపులు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాది వ్యవసాయానికి రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు.

ఉత్పాదకత పెంపుపై దృష్టి సారించడం, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహంతో ఎ ్పుధాన్యాలు మరియు నూనెగింజల కోసం మిషన్ల ఏర్పాటు.. ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయిలో క్లస్టర్‌లను వినియోగ కేంద్రాల దగ్గరలో అభివృద్ధి చేసేందుకు కృషి.. కూరగాయల సాగులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు, ప్రోత్సాహం..

కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తి తయారీలో స్టార్టప్‌లు, సహకార వ్యవస్థను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు ఎన్నో ప్రయోజనాలు కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు.

డీపీఐ ఉపయోగించి డిజిటల్ పంట సర్వే, రొయ్యల ఉత్పత్తి ఎగుమతి, నేషనల్ కోపరేటివ్ పాలసీ అనుసరించి నాబార్డు ప్రోత్సహంతో ఆక్వా ఉత్పత్తి మరియు ఎగుమతుల్లో అభివృద్ధికి ప్రత్యేక చర్యలతో పాటు జాతీయ సహకార విధానం ద్వారా సహకార వ్యవస్థ సమగ్ర అభివృద్ధికి చర్యలు వంటి సంస్కరణలు ఎంతగానో మేలు చేకూరుస్తాయని అభిప్రాయపడ్డారు.

వైసీపీ ప్రభుత్వంలోనే హత్యలు, భూ కబ్జాలు

- టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు శాంతి, పరిశ్రమల స్థాపనకు సీఎం కృషి
- టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

కడప (జర్నలిస్ట్ ఫైల్): వైసీపీ ప్రభుత్వం లోనే హత్యా రాజకీయాలు,అక్రమ ఇసుక, ఖనిజా సంపద, భూ దందాలు,భూకబ్జాలు జరిగాయని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.

ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన మీద విసికి వేసారి చంద్రబాబు నాయుడు నాయకత్వం కావాలని %బాజ ూ దీజ% మైనారిటీ లు కోరుకున్నారని దాని ఫలితమే 164 సీట్లని ఇక ప్రజలను మభ్యపెట్టలేరన్నారు.

హోమ్ మినిస్టర్ వివరణ ప్రకారం ప్రస్తుతం నాలుగు రాజకీయ హత్యలు జరిగితే వాటిలో మూడు వైసీపీ వారు టీడీపీ కార్యకర్తలను హత్య చేశారని తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నేరాలను, హత్యలు చేసే వారిపైన కఠినంగా ఉండాలని పోలీస్ లకి అదేశించారని తెలిపారు.

శాంతి భద్రతల విషయంలో టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడు అదుపులో ఉంటాయన్నారు.

పోలీసులకు ఉద్యోగం పరంగా స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు.

అసెంబ్లీలో ప్రజా సమస్యల పైన ఛర్చించాల్సింది పోయి ప్లకార్డు లతో కాలయాపని తప్పు ప్రయోజనం లేదని, రాజకీయ హత్యలమీద ఆధారాలుంటే చుపియ్యాలని జగన్ మోహన్ రెడ్డి ని కోరారు.

గవర్నర్ ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుండి హత్యలు, దాడులు, కబ్జాలు, ఖనిజ సంపద దోపిడీ పైన ప్రసంగించారని యింత కన్నా దౌర్భాగ్యం ఉందాని వైసీపీ ని ప్రశ్నించారు.

చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ చేయాలని అనునిత్యం కష్ట పడుతున్నారు. యువత ఉద్యోగ కల్పనకు పరిశ్రమల స్థాపనకు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కు కృషి చేస్తున్నారు.

యువత వ్యక్తిగత దాడులు హత్యలకు పోయి ప్రాణాలు తీసుకొని కుటుంబంకు అన్యాయం చేయకుండా పోలీస్, ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని యువత ను కోరారు.

బడ్జెట్ లో ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కలిగించడంపై ఏపీజేఏసీ అమరావతి హర్షం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయపు పన్ను సంబంధించి క్రొత్త పన్ను విధానంలో కొత్తగా స్లాబుల పెంపుదల మరియు స్టాండర్డ్ డిడక్షన్ పెంచడంతో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధానంగా రూ. 10 లక్షల లోపు ఆదాయం పొందే ఉద్యోగులకు, రూ. 15 లక్షల లోపు ఆదాయం పొందే ఉద్యోగులకు కూడా ఊరట కలిగించినందుకు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటి పక్షాన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , పారిశ్రామిక రంగాల అభివృద్ధి, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పై దృష్టి సారిస్తూ... ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం ఆంధ్రప్రదేశ్ పౌరులుగా బాగా సంతోషాన్ని కలిగించే విషయమని తెలిపారు.

కనీసం ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కు రాజధాని "అమరావతి నిర్మాణానికి" 15 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం తో పాటుగా, రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ తీసుకోవడం ఆనందదాయకం అని తెలిపారు.

రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు మంజూరు చేస్తాము అని చెప్పడం, విభజన చట్టం అనుసరించి పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించడం , విద్యుత్, రోడ్లు, జాతీయ రహదారులు అభివృద్ధికి నిధులు కేటాయించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షల మేరకు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేస్తున్న యన్.డి.ఏ భాగస్వామ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు .

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు బడ్జెట్ కేటాయింపులో విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సంబంధిత శాఖల మంత్రులకు ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు తో పాటు రాష్ట్రకమిటి తరుపున ధన్యవాదాలు తెలిపారు .

నకరికల్లులో అధ్వాన స్థితిలో పారిశుధ్యం

నకరికల్లు (జర్నలిస్ట్ ఫైల్) : మండల కేంద్రమైన నకరికల్లు లోని సినిమా హాల్ బజార్ మరియు బ్యాంకు బజార్, కోళ్ల ఫారం బజార్ నందు సరియైన మురుగునీరుపారుదల వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఆయా బజారులో అభివృద్ధి చెందుతున్నప్పటికీ నేటికీ సైడ్ కాలవలు లేక మురుగునీరు రోడ్డుపై వహిస్తూనే ఉంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మురుగునీరు పోయే దారి లేక రోడ్లపైనే ప్రవహిస్తూనే ఉన్నాయి. నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరుతున్నట్టు ఉంటున్నారు. రోడ్ల పైన మురుగునీరు ప్రవహిస్తుండటంతో ఎక్కడికక్కడ నిలువ ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉన్నదని ప్రజలు అంటున్నారు. ప్రజా ఆరోగ్యం కొరకు గ్రామంలోని పారిశుద్ధం పై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. మురుగునీరు పారే విధంగా తక్షణ చర్యగా నీరు పారే విధంగా నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్ల పైన మురుగునీరు పారుతూ ఎక్కడకక్కడ నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది ప్రజారోగ్యానికి పెను ప్రమాదంగా మారెందుకు అవకాశాలు ఉన్నాయని కావున దోమలను నివారించేందుకు బ్లీచింగ్ చెల్లి ఫాగింగ్ చేయవలసి ఉండగా అధికారులు మిన్నుకుండి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు సమస్యను పట్టించుకోని పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కుప్పంకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం : నారా భువనేశ్వరి

కుప్పం (జర్నలిస్ట్ ఫైల్): కుప్పంకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నాలుగు రోజుల పాటు కుప్పం నియోజకవర్గ పర్యటన నిమిత్తం మంగళవారం ఆమె విచ్చేశారు. మొదట శాంతిపురం మండలం వెంకటాపురంలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గుడుపల్లి మండలం కుమ్మగుట్టపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లతో పాటు విశేష ఆహ్వానం పలికారు.

గత ఎన్నికల్లో ప్రచారంలో నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో అత్యధికంగా మెజార్టీ తెచ్చే గ్రామాన్ని దత్తత తీసుకొంటానని తెలియజేయడంతో మంగళవారం ఆమె కమ్మగుట్ట పల్లి బూత్ అత్యధిక మెజార్టీ రావడంతో ఆ గ్రామాన్ని దత్తత తీసుకొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ%ొ% కుప్పంలో చంద్రబాబుని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కమ్మగుట్ట పల్లి గ్రామంలోని మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. రాష్ట్రంలో జరిగిన అకృత్యలకు, దౌర్జన్యలను చుసిన మహిళలు కసితో టీడీపీకి ఓటేసి గెలిపించారని తెలిపారు. అలాంటి మహిళలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని నారా భువనేశ్వరి తెలిపారు.అదేవిధంగా ప్రతి మహిళకు అండగా ఉండి స్వశక్తితో ఎదిగేలా అన్ని విధాలా ఉపాధి కల్పన కల్పించేందుకు చర్యలు తీసుకుం టామని ఆమె తెలిపారు. నిరుద్యోగులు బయట ప్రాంతాలకు ఉద్యోగం కోసం వెళ్లకుండా కుప్పంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడటమే కాకుండా వారు పదిమందికి ఉపాధి కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూములు అన్యాక్రాంతం కావడంతో అనేక భూసమస్యలు వస్తున్నాయని వాటికి సత్వర పరిస్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తన బిడ్డ లాంటి వారని వారి ఎదుగుదల కోసం ఎంతవరకైనా పోరాడాతానని ఆమె అన్నారు.

దత్తత తీసుకున్న రెండు గ్రామాలతో పాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రితో కొట్లాడైనా కుప్పం నియోజకవర్గంను కనీవినీ ఎరుగని రితిలో అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకొంటామని నారా భువనేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంచార్జి మునిరత్నం, డా.సురేష్ బాబు, మండల అధ్యక్షులు బాబు నాయుడు, మునిసిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
జన్మదిన శుభాకాంక్షలు, పొలిటికల్, స్వదేశాగమనం, లీగల్ ప్రకటనలు, క్లాసిఫైడ్స్
పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, సినిమా, వివాహ మహోత్సవం,
షష్టిపూర్తి మహోత్సవం మరియు అన్ని శుభకార్యాలు
ప్రకటనల విభాగం
76 61 80 59 68

కేంద్ర బడ్జెట్ వివరాలు

యువతకు ఇబ్బడిముబ్బడిగా అవకాశాలు.. బడ్జెట్‌పై మోదీ

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2024-25 వార్షిక బడ్జెట్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ ఆర్థికాభివృద్ధికి కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ ఇదని, యువతకు ఇబ్బడిముబ్బడిగా అవకాశాలు లభిస్తాయని అన్నారు. యువత నైపుణ్యాలను పెంచే బడ్జెట్ అని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సాధికారత కల్పించినట్టు చెప్పారు.

"దేశంలోని గ్రామాలు, పేదలు, రైతులను అభ్యుదయ పథంలోకి తీసుకువెళ్లే బడ్జెట్ ఇది. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తులయ్యారు. మధ్యతరగతి ప్రజానీకానికి కొత్త బలం చేకూరుతుంది. గిరిజన సమాజం, దళితులు, వెనుకబడిన తరగతుల సాధికారతకు కొత్త ప్రణాళికలను బడ్జెట్ తీసుకువచ్చింది" అని మోదీ తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు బడ్జెట్ దోహదపడుతుందని, ముద్ర రుణాలను రూ.20 లక్షలకు పెంచామని, భారత్‌ను గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారుస్తామని అన్నారు. ఉపాధి కల్పన, రైతులు, యువత, మహిళలు, పెద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంపై బడ్జెట్ ప్రధానంగా దృష్టి పెట్టిందని చెప్పారు. పన్నుల తగ్గింపు, టీడీఎస్ నిబంధనలను సరళతరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. రక్షణరంగం స్వయం సమృద్ధి సాధించేందుకు బడ్జెట్‌లో అనేక ప్రొవిజన్స్ కల్పించామని, పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని మోదీ చెప్పారు.

కేంద్ర బడ్జెట్ పై అధికార పక్షం అలా.. ప్రతిపక్షాలు ఇలా..

పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా ఈ బడ్జెట్ను కేంద్రం రూపొందించింది. వికసిత్ భారత్, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా.. రూపొందించిన ఈ బడ్జెట్పై అధికారపక్ష నేతలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. ప్రతిపక్షాలు మాత్రం మండిపడుతున్నాయి.

"భారత్ వ్యవస్థాపక శక్తి, వ్యాపారాన్ని సులభతరం చేసి దేశాన్ని ఆర్థిక వృద్ధి వైపు నడిపించే మోదీ సర్కార్ నిబద్ధతను ఈ బడ్జెట్ తెలియజేస్తోంది. పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు, నియమాలను సరళీకృతం చేసింది. దీనిద్వారా పన్ను చెల్లింపుదారులకు కేంద్రం ఉపశమనం అందజేస్తోంది" **- అమిత్ షా**

"మోదీ సర్కార్ పెట్టుబడిదారుల ప్రభుత్వం. సామాన్యులను మాత్రమే దోపిడీ చేస్తుందని తాజా బడ్జెట్ మరోసారి నిరూపించింది. గత పదేళ్లుగా దేశంలోని మధ్యతరగతి, పేదలకు జరుగుతున్న అన్యాయం పునరావృతమైంది. కేంద్రంలోని భాజపా చూపుతున్న ద్వేషాన్ని అరికట్టేందుకు సహకరించాలని విపక్ష 'ఇండియా' కూటమి, కాంగ్రెస్ కార్యకర్తలంతా అభ్యర్థించారు. దేశమంతా ఒక్కటవుతోంది. ఇండియా గెలుస్తుంది. నియంతృత్వం ఓడిపోతుంది" **- సోనియా గాంధీ**

"ఇది కుర్చీ బచావో బడ్జెట్. మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టి వారికి మాత్రమే వరాలు కురిపించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం కల్పించకుండా.. ఆశ్రిత పెట్టుబడుదారులకు హామీలు ఇచ్చారు. ఇది గత బడ్జెట్ల కాపీ పేస్ట్ మాత్రమే" **- కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ**

"దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యలను తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రస్తావించలేదు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం గురించి ఆర్థిక మంత్రి మాట్లాడలేదు. ఈ బడ్జెట్పై దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు" **- శశిథరూర్**

"ఇది ప్రజలకు నిరాశతో కూడిన బడ్జెట్. అదృష్టవశాత్తూ.. ఆర్థిక మంత్రి ప్రకటనల తర్వాత కూడా అంతా బతికే ఉన్నారు" **- అఖిలేశ్ యాదవ్**

ఉద్యోగ కల్పనే లక్ష్యంగా 'పీఎం ప్యాకేజీ'

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి పై ప్రధానంగా దృష్టి సారించింది. ఎన్నికల వేళ నిరుద్యోగం, విద్య-ఉపాధి మధ్య అంతరాల వంటి అంశాల్లో విమర్శలు వెల్లువెత్తిన వేళ ఈ రంగానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించేందుకుగానూ యాజమాన్యాలకూ ఉపశమనాలు ప్రకటించింది. వేతనం సహా ఈపీఎఫ్ఎ చందా ద్వారా వీటిని అందించేందుకు సిద్ధమైంది.

ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'ప్రధానమంత్రి ప్యాకేజీ' కింద మూడు కొత్త పథకాలను ప్రవేశపెట్టారు.

3 వాయిదాల్లో ఒక నెల వేతనం..

తొలిసారి ఉద్యోగంలో చేరేవారికి ఒక నెల వేతనం అందిస్తామని సీతారామన్ తెలిపారు. సంఘటిత రంగంలోని అన్ని సెక్టార్లకు దీన్ని వర్తింపజేస్తామన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద మూడు వాయిదాల్లో చెల్లిస్తామన్నారు. గరిష్ఠంగా రూ.15 వేల వరకు అందజేయనున్నారు. దాదాపు 210 లక్షల మందికి దీని ద్వారా ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నట్లు మంత్రి తెలిపారు.

తయారీ రంగంలో ఉద్యోగాలు..

తయారీ రంగంలో అదనపు ఉపాధి కల్పనే లక్ష్యంగా రెండో పథకాన్ని తీసుకొచ్చారు. తొలిసారి ఉద్యోగులతో పాటు ఉద్యోగాలు కల్పించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఉద్యోగుల భవిష్యనిధి కంట్రిబ్యూషన్ ద్వారా దీన్ని అందజేయనున్నారు. ఉద్యోగం

కల్పించిన నాటినుంచి నాలుగేళ్ల వరకు ఈ ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. దాదాపు 30 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గరిష్ఠంగా రూ. లక్ష వేతనం ఉన్నవారికి దీన్ని వర్తింపజేస్తామన్నారు.

రూ.3 వేల పీఎఫ్ రీయింబర్స్.. అదనంగా ఉద్యోగాలు కల్పించిన యాజమాన్యాలకు రెండేళ్ల పాటు రూ.3,000 వరకు ఈపీఎఫ్ఎ కంట్రిబ్యూషన్ను రీయంబర్స్ చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పథకం వల్ల 50 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేశారు.

మహిళా ఉద్యోగులకు హాస్టళ్లు.. పరిశ్రమల సహకారంతో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక హాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. తద్వారా ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పరిశ్రమల భాగస్వామ్యంతో మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

నైపుణ్య కార్యక్రమాలు..

20 లక్షల మందికి శిక్షణ..

రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల సహకారంతో నైపుణ్య శిక్షణ కోసం ప్రధానమంత్రి ప్యాకేజీ కింద నాలుగో పథకాన్ని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఐదేళ్ల వ్యవధిలో 20 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణనిస్తామన్నారు. 1,000 ఐటీఐలను హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద ఉన్నతీకరిస్తామని వెల్లడించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు చేస్తామని తెలిపారు. కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడతామని ప్రకటించారు.

స్కిల్ లోన్స్.. మోడల్ స్కిల్ లోన్ కింద రూ.7.5 లక్షల వరకు రుణాలకు ప్రభుత్వ ప్రయోజిత ఫండ్ పూచీకత్తు ఇస్తామని కేంద్రం తెలిపింది. దీని వల్ల ఏటా 25,000 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని ఆశాభావం వ్యక్తం చేసింది.

విద్యా రుణాలకు సాయం.. ప్రభుత్వ పథకాలు, విధానాల ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందని యువత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలను ప్రకటించింది. దేశీయ విద్యా సంస్థల్లో ఉన్నత విద్య కోసం తీసుకునే రూ.10 లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం అందజేయనుంది. దీని కింద ఏటా లక్ష మంది విద్యార్థులకు రుణ మొత్తంపై మూడు శాతం వడ్డీ రాయితీ ఇచ్చే ఈ వోచర్లు అందజేస్తామని ప్రకటించింది.

తల్లిదండ్రులకు శుభవార్త.. పిల్లల కోసం కొత్త పథకం..!

ఢిల్లీ : బడ్జెట్ 2024-25లో తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తమ పిల్లల భవిష్యత్‌పై చింత లేకుండా ఉండేందుకు సరికొత్త పథకం ప్రకటించింది. ఎన్.పీ.ఎస్ వాత్సల్య పేరుతో మైనర్ల కోసం జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. మైనర్ పిల్లలు పెద్దవారైన తరువాత అంటే 18 ఏళ్లు వచ్చిన తర్వాత ఈ ప్లాన్ సాధారణ ఎన్.పీ.ఎస్ కు మారుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పెన్షన్ ప్లాన్‌ను ముందుగానే తీసుకోవచ్చు. ఎన్.పీ.ఎస్ కు వాత్సల్య పథకం.. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి సహకరిస్తుంది.

ఎన్.పీ.ఎస్ వాత్సల్య అంటే ఏమిటి?

ఎన్.పీ.ఎస్ వాత్సల్య అనేది మైనర్ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం. ఈ పథకంలో తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్ సురక్షితంగా ఉండేందుకు ఇప్పటి నుంచే పెట్టుబడి పెట్టొచ్చు. పిల్లలకి 18 ఏళు వచ్చిన తర్వాత ఈ పథకం సాధారణ ఎన్.పీ.ఎస్ కి మారుతుంది. ఈ పథకం కాల వ్యవధి ముగిసిన తరువాత వారికి ప్రతి నెల పెన్షన్ అందుతుంది.

ఎన్.పీ.ఎస్ అంటే ఏంటి?

ప్రజలు తమ పదవీ విరమణ తరువాత.. ఆర్థిక అవసరాలను చూసుకోవడానికి పెన్షన్ రూపంలో ఆదాయం పొందడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్.పీ.ఎస్

పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా పదవీ విరమణ అనంతరం నెలవారీ పెన్షన్‌ను అందుకోవచ్చు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం - 2013 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది.

ఎన్.పీ.ఎస్ కి ఎవరు అర్హులు..?

ఎన్‌పీఎస్ పథకంలో చేరాలంటే.. భారతదేశ పౌరులై ఉండాలి. నాన్ రెసిడెంట్ అయినా.. ఓవర్సీస్ సిటిజన్ అయినా.. ఇండియన్ మెంబర్షిప్ ఉంటే.. ఎన్‌పీఎస్ అకౌంట తెరువొచ్చు. ఇక 18 నుంచి 70 ఏళ్ల వయస్సు మధ్య ఉండాలి. e-NPS ద్వారా ఆన్‌లైన్‌లో ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

కేంద్ర బడ్జెట్ లో పన్ను జీవులకు నిరాశ ..

ఈ కేంద్ర బడ్జెట్ లో పన్ను జీవులకు నిరాశ మిగిలింది.. కొత్త పన్ను విధానంలో కేవలం స్వల్ప మార్పులు మాత్రమే చేసింది. సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా.. రూ.3-7 లక్షల వరకు 5 శాతం ట్యాక్స్.. రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను.. రూ.10-12 లక్షల వరకు 15 శాతం ట్యాక్స్.. రూ.12- 15 లక్షల 20 శాతం శాతం పన్ను.. రూ.15 లక్షల పైన 30 శాతం ట్యాక్స్.. కొత్త విధానంలో రూ.17,500 పన్ను ఆదా.

కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ పెంపు

- రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు 5 శాతం
- రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 10 శాతం
- రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 15 శాతం
- రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు 20 శాతం
- రూ.15 లక్షలకు మించి ఆదాయంపై 30 శాతం పన్ను

వ్యవసాయానికి రూ. 1.52 లక్షల కోట్లు..

కేంద్ర బడ్జెట్‌ల వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. వ్యవసాయానికి భారీగా కేటాయింపులు చేసినట్లు ప్రకటించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. 1.52 లక్షల కోట్ల బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన వ్యవసాయ యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహిస్తుందన్నారు. దీంతోపాటు.. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు.

మధ్యంతర బడ్జెట్‌లో..

ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, పీఎం - కీసాన్ కింద 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి.

మధ్యంతర బడ్జెట్ ప్రకారం.. 2024-25 బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ. 1.25 కోట్లు లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో పీఎం కీసాన్ పథకం కోసం రూ. 60,000 కోట్లు ఉన్నాయి. చిన్నరైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది కేంద్ర ప్రభుత్వం.

క్రమంగా తగ్గుతున్న వాటా..

భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడుతూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

భారతదేశంలో.. ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం వాటా కాలక్రమేణా క్షీణిస్తోంది. ప్రస్తుతం ఇది 15% కంటే తక్కువగా ఉంది. పరిశ్రమలు, సేవల రంగాల అధిక వృద్ధి రేటు ఈ పతనానికి ప్రధానంగా దోహదపడింది. ఏదేమైనా, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ప్రాముఖ్యత సంఖ్యలకు మించి ఉంది. ఎందుకంటే దేశ జనాభాలో 70% పైగా గ్రామీణ ఆదాయంపై ఆధారపడి ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ హైలెట్స్ ఇవే ..

యువత, రైతులకు ప్రాధాన్యత.. బంగారు ప్రియులకు గుడ్‌న్యూస్.. కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా..

ఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై భారతదేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారంటూ నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కొనసాగిస్తూ.. భారతీయులందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రపంచ ఆర్థిక స్థితిగతులను పరిశీలించినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ఊహించినదానికంటే మెరుగ్గా ఉందన్నారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు నేరుగా ప్రయోజనాలు కల్పించే అంశాలు లేనప్పటికి.. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లుగా చెప్పుకోవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యతలు..

ఉపాధి, నైపుణ్య శిక్షణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు. 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకోవడంతో.. రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ.. ఉన్నత చదువుల కోసం తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీలను బడ్జెట్‌లో ప్రకటించారు. వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితిస్థాపకత, ఉపాధి, నైపుణ్యం, తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించారు.

పన్నుల శ్లాబుల్లో..

పన్నుల శ్లాబుల విషయంలో పెద్ద ఊరట లేనప్పటికీ.. స్టాండర్డ్ డిడక్షన్ విషయంలో కొంత ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలుగా ఉండగా.. ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్

డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయ్యింది. దీంతో రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

కొత్త శ్లాబులు ఇలా..

- సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా
- రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను
- రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను
- రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను
- రూ.12- 15 లక్షల 20 శాతం పన్ను
- రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను
- Budget 2024: మహిళలకు గుడ్ న్యూస్.. ఏకంగా రూ. 3 లక్షల కోట్లు..!

బడ్జెట్‌లో మొత్తం..

- కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా (అంచనా)
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు(అంచనా)
- Budget 2024: వ్యవసాయానికి రూ. 1.52 లక్షల కోట్లు..

తగ్గనున్న ధరలు..

కేంద్రబడ్జెట్‌లో ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపుతో మొబైల్ ఫోన్లు, ఛార్జర్ల ధరలు తగ్గనున్నాయి. బంగారం, వెండితో చేసిన ఆభరణాల ధరలు తగ్గనున్నాయి. తోలుతో చేసిన సామాగ్రి ధరలు తగ్గనున్నాయి. క్యాన్సర్‌కు సంబంధించిన మూడు రకాల ఔషధాలను కస్టమ్ డ్యూటీ ఫ్రీగా ప్రకటించారు. దీంతో మూడు రకాల ఔషధాలు తక్కువ ధరకు లభించనున్నాయి.

బడ్జెట్‌లో కీలక అంశాలు..

- మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా నిధుల కేటాయింపు
- పారిశ్రమలలో పనిచేసే కార్మికుల కోసం రెంటల్ సిస్టమ్‌లో డార్మిటరీ వసతి సౌకర్యం
- ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకారం జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్యాకేజీ
- బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లు కేటాయింపు
- పీపీపీ పద్ధతిలో బీహార్ అభివృద్ధికి ఆర్థిక సహాయం
- బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
- 5 రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ
- బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం
- ఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖలు ఏర్పాటు
- బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు
- దేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానం

గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయింపు

- ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు నేరుగా ఇ-వోచర్లను అందజేయడం ద్వారా మొత్తం రుణంపైమూడు శాతం వడ్డీ రాయితీ.
- అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం
- రూ.26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు
- ఈపీఎఫ్ఓలో రిజిస్టర్ చేసుకున్న లక్ష కంటే తక్కువ జీతం ఉన్న మొదటి సారి ఉద్యోగులకు 3 వాయిదాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద ఒక నెల జీతంలో రూ. 15,000 వరకు ఇవ్వనున్నట్లు ప్రకటన
- రొయ్యల పెంపకం, మార్కెటింగ్ కోసం ఆర్థిక సహాయం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి అవకాశాలు వేగవంతంపై ప్రత్యేక దృష్టి

నియోజకవర్గంలోని పలు సమస్యలపై
చర్చలు

ముఖ్యమంత్రిని కలిసిన ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

వేపాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : రాష్ట్ర రాజధాని అమరావతిలో గల సచివాలయంలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శృంగవర పుకోట నియోజక వర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధి కోరకు తగు సహాయ సహకారాలు అందించాలని విన్నవించడం జరిగింది. అలాగే శృంగవరపుకోట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టప డిన వారికి నామినేటెడ్ పదవులు విషయంలో తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ మాకెన నవీన్ పాత్రుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

కంటకాపల్లిలో బడిబయట పిల్లాడి గుర్తింపు

- గ్రామస్థుల సహకారంతో బడిలో చేర్పించిన ఉపాధ్యాయుడు

వేపాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : నియోజ కవర్గంలోని కొత్తవలస మండలం కంటకాపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యుడు ప్రేమ రామచంద్రరావు అందరికీ విద్యను అందించాలన్న లక్ష్యంతో బడిబయట గల పిల్లాడిని గుర్తించారు. ఒరిస్సా రాష్ట్రం కోరా పుట్ జిల్లా కుందలి గ్రామానికీ చెందిన బండి సునీల్ కుటుంబం కూలిపనికోసం ఇక్కడకు వలస రావడం వారికి ఒక కొడుకు ఉండడాన్ని గుర్తించిన గ్రామస్తులు ఈ విషయాన్ని స్థానిక పాఠశాలప్రధానోపాధ్యాయులు ప్రేమ రామ చంద్రరావుకు తెలియజేశారు. స్పందించిన ఉపాధ్యాయుడు వెంటనే ఆ కుటుంబం వద్దకు చేరుకొని గుర్తించిన విద్యార్థి బండి ప్రిన్స్‌ను బడిలో చేర్పించేందుకు గ్రామస్థుల సహకారంతో తల్లిదండ్రు లను ఒప్పించి బడిలో చేర్చుకున్నారు. ఈ విషయంలో గ్రామ పెద్దలు వెంకటేశ్వరరావు తదితరులు సహకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ రామచంద్రరావు తెలిపారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం/మొగల్తూరు, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : మొగల్తూరు హైస్కూల్ సెంటర్‌లో ముక్కు ఓం తండ్రి ముక్కు ఆంజనేయులు, మేడిచర్ల రాజు కుమారుడు రవితేజ ఇటీవల మరణించి నారు. మొగల్తూరు మండ లం పేరుపాలెం సౌత్ గ్రామంలో ముచ్చర్ల దుర్గారావు, కురెళ్ల బేబీ సరోజినీ, చినిమిల్లి వెంకన్న ఇటీవల మరణించినారు. సోమవారంవారి కుటుంబసభ్యులను నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కలసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

25 లక్షల విలువ గల మొబైల్స్ బాధితులకు అందజేత

అనకాపల్లి, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : జిల్లా పోలీసు 6వ విడతలో రికవరీ చేసిన 176 (రూ.25 లక్షల విలువగల) మొబైల్ ఫోన్లను బాధితులకు సోమవారము అందజేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక బాధితులకు అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం సుమారు 3500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 6 విడతల్లో 1,756 మొబైల్ ఫోన్లు సుమారు రూ.2 కోట్ల, 45 లక్షల విలువ గలవి, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ CEIR (https://www.ceir.gov.in)లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా (akpmobiletracker.in) లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ 6వ విడతలో భాగంగా 176 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల కు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, పోలీసులు మొబైల్ ట్రాకింగ్‌పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ అనకాపల్లి జిల్లా పోలీసుల కు సెల్ ఫోన్లు పొందిన వ్యక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పా రావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, ఎస్సై రఘు వర్మ మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

అజ్ఞానం తొలగించి జ్ఞానాన్ని అందించే వారే గురువు

విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

గోకవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : గురు పౌర్ణమిని పురస్కరించుకుని గోకవరం సత్య కృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించినట్లు విశ్వ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనలో అజ్ఞానం తొలగించి జ్ఞానాన్ని అందించే వారే గురువని, అలాంటి గురువులకు సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్థానిక సత్య కృష్ణ కళ్యాణ మండపంలో వేద పండితులకు, అర్చకుల కు, పురోహితులకు, ఉపాధ్యాయులకు అధ్యాప కులకు, వివిధ రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉన్నవారిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డా వల్లూరి జగన్నా థరావు శర్మ, అచంట రాజు, గంధ్రేడ్డి సన్యాసిరావు, సత్తి వెంకటరెడ్డి, సబ్బేళ్ల రామా రెడ్డి, కందుల రామారావు, కిట్టు పంతులు, ఉంగరాల ఆది విష్ణు, దాసరి ధర్మ రాజు, చెల్లా రాజ్యలక్ష్మి, నెల్లిపూడి ధనలక్ష్మి, పిల్లంగోరు పాపారావు, ఏగి సాంబశివ పాల్గొన్నారు.

భారీ వర్షాలతో వ్యవసాయ రంగంపై
అత్యధిక ప్రభావం

వరి ముంపు పొలాల నీరు బయటకు పోయేలా చేయండి

ఉపాధి కూలీలతో రైతులు, బోదులు వేసుకునే అవకాశం

కోరుకొండ సబ్ డివిజన్‌లో జిల్లా వ్యవసాయాధికారి పర్యటన

కోరుకొండ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : తుపాన్ కారణంగా భారీ వర్షాల వల్ల ప్రధానంగా వ్యవసాయరంగంపై అత్యధిక ప్రభావం చూపిందని, దీనివల్ల రైతాంగానికి నష్టం ఏర్పడే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలియజేశారు. తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు పర్యటించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. కోరుకొండ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.కె మల్లికార్జునరావు, మండల వ్యవసాయాధికారులు ఏ గౌరీదేవి, సూర్య రమేష్, ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది ఇతర అధికార బృందంతో కలిసి సోమవారం కోరుకొండ, సీతానగరం మండలాల్లో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడుతూ, వరి ముంపు జరిగిన ఏడు రోజుల లోపు అయితే అంతగా నష్టం ఉండబోదని, అంతకంటే ఎక్కువ రోజులు ముంపులు జరిగితే సాంద్రత తగ్గుతుందని, దానివల్ల దిగుబడి తగ్గుతుందని వెల్లడించారు. ముంపు జరిగిన వరి పొలాల్లో ఉన్న నీటిని సాధ్యమైనంత మేరకు నీటిని బయటికి పంపించే ఏర్పాట్లు రైతులు చేసుకోవాలన్నారు. ఇందుకోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సేవలు సద్వినియోగం చేసుకోవచ్చని ప్రాజెక్ట్ డైరెక్టర్ నుండి తమకు సూచనలు వచ్చినట్లు తెలియజేశారు. ఉపాధి కూలీలతో ముంపు ఉన్న వరి పొలాల్లో నీటిని బయటకు పోయేందుకు బోదులు, కాలువలు ఏర్పాటు చేసుకోవడం, కెనాన్సులో ఉన్న గుర్రపుడెక్కలాంటి వాటిని తొలగించుకోవడం కోసం పనులు చేయించుకోవచ్చని ఆయన

సూచించారు. వరి దుబ్బు పెరగాలన్నా, దుబ్బు నుండి మరిన్ని పిలకలు వేయాలన్న ఎకరానికి 20 కేజీల యూరియా వెయ్యాలని, అదేవిధంగా15 నుండి 20 కేజీలు పొటాష్ వేయాలన్నారు. నీరు తీసివేసినప్పటికీ ఎక్కువగా పొడతెగులు వచ్చే అవకాశం ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో వరి దుబ్బులపై ప్రధానంగా వారానికి రెండుసార్లు వాలిడామైసిన్, హెక్సాకోనాజోలు మందు పిచికారి చేయాలని మాధవరావు రైతులకు సూచించారు. కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, కోరుకొండ, మునగాల, సీతానగరం మండలంలోని కూనవరం, రాపాక, నల్లగొండ తదితర గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు ఇతర అధికారుల బృందం పర్యటించారు. ఆయా గ్రామాల్లో రైతులను కలుసుకుని ముంపు ప్రాంత సమస్యలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

పర్యావరణ పరిరక్షణకు
మొక్కలు నాటాలి

జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ

వేపాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో)ఆధ్వర్యంలో స్థానిక యమ్.కె.రావు కోలనీలో కొబ్బరి,పనస,వేప తదితర మొక్కలు నాటారు. బొబ్బిలి రమేష్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన రోజున పది మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపా డుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వనితా జిల్లా సహ కోశాధికారి వి.సుశీల, వంకదార.రామ్ కుమార్, బి.హృషీకేశ్, లాస్య శ్రీ, బి.లోకేష్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కి సమస్యలు వివరించిన
జనసేనా, టిడిపి నాయకులు

కూనవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : గత కొద్ది రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూనవరం మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. 2022 వరదల సమయంలో సర్వస్వం కోల్పోవడంతో కూన వరం ప్రజలు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే శబరి గోదావరి ఉధృతి ఎక్కువ అవ్వడంతో కూనవరం ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. ఇదే విషయంపై కూనవరం జనసేన సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు సమస్యలను వివరించారు. ప్రతీ కుటుంబానికి నిత్యావసర సరుకులు, రేషన్, టార్పలిన్స్ ఇవ్వాలని, బఫర్ స్టాక్ ముందస్తుగా ఏర్పాటు చేయా లని హేమంత్ కలక్టర్‌నీ కోరారు. పునరావాస కేంద్రాల వద్ద మంచినీటి సదుపాయం, మొబైల్ బాత్రూమ్స్ ఏర్పా టు చేసి ముంపు ప్రాంత వాసులకు అన్ని విధాలుగా సహా యం చేసి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాల ని కలక్టర్‌నీ కోరడమైనది. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పునరావాస కేంద్రాల్లో ఉన్న నిర్వాసితులకు అన్ని విధాలుగా అధికారులు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూనవరం జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, వైస్ ఎంపీపీ బండారు సాంబ శివరావు, టిడిపి సీనియర్ నాయకులు గడ్డిపాటి ప్రసాద్,యదవల్లి బాష్కర్, ఏచు రాము పాల్గొన్నారు.

వరద భాదితులకు సౌకర్యాలు కల్పించడంలో
విఫలం

వరద సమీక్షా సమావేశాలు ముగిశాయి

వరదలు వచ్చేసాయి.. శ్రీరామ గిరి సర్పంచ్

వి.ఆర్.పురం. జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : మండలంలోని శ్రీరామగిరి పంచాయతీ సర్పంచ్ పులి సంతోష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. మండల వ్యాప్తంగా వరద సమీక్షా సమావేశాలు చేశారు. వరదలు వచ్చేసాయి. ఇల్లు కొన్ని నీట మునిగాయి. వరదభాదితులు తలదాచుకోవటానికి పరదాలు ఎక్కడ. చంటిపిల్లలతో గుట్టలపై అడవులలో ఉండేవారికి దోమతెరలు ఇవ్వరా? వారం నుంచి నిరంతరంగా వర్షాలు వచ్చి, వరద వస్తుంటే ఒక బియ్యం తప్పితే నిత్యావసరాలు కందిపప్పు, ఉల్లిపాయలు, కిరోసిన్, మంచినూని, బంగాళా దుంపలు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. ఆర్భా టంగా సభలు సమావేశాలు నిర్వహించారు. వరద సమావేశాలు విజయవంతం చేసారు. కానీ వరదభాదితులకు సౌకర్యాలు కల్పించ డంలో విఫలం అయ్యారని సిపియం మండల నాయకులు పులి.సంతోష్ కుమార్ గుండిపూడి.లక్ష్మణరావు ఆత్మకూరి.కాంతారావు నాళ్ళారపు. చంద్రరావులు విమర్శించారు.

ఉపాధ్యాయులు చూపిన ఉదారత

ఆర్థిక సహకారం అందించిన కొంతమంది టీచర్లు

రూ.60 వేల వ్యయంతో మండల విద్యావనరుల కేంద్రానికి మరమ్మత్తులు

వేపాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఉపాధ్యాయులు తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదు. విద్యార్థులకు అవసరమైన గుణాత్మక విద్యను అందించడమే కాకుండా విద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తును అందించగలరు.అలాగే మండల కేంద్రం వేపాడలో గల మండల విద్యా వనరుల కేంద్రాన్ని కూడా ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మరమ్మత్తులను కూడా చేపట్టగలరని నిరూపించారు. వివరాల్లోకి వెళ్తే మండల విద్యా వనరుల కేంద్రం గత కొన్నేళ్లుగా మరమ్మత్తులకు గురై ఉపాధ్యాయులకు అసౌర్యకరంగా తయారయింది. తలుపులతో పాటు కిటికీలు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం పడితే నీరు లోపలకు వచ్చి హాలంతా జలమయమయేది. దాంతో విద్యా శాఖాధికారులతో పాటు ఉపాధ్యాయులు, సీఆర్పీలు అసౌకర్యానికి గురయ్యేవా రు. ఈ భవనాన్ని బాగు చేయించాల్సిందిగా ఎంపీపీ దొగ్గ సత్యవంతుడుకి అర్జీ కూడా పెట్టారు. అందుకు ఆయన సరే అన్నప్పటికి ఇంతలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడం, ఎన్నికలు ముగిసే నాటికి వర్షాకాలం కూడా రావడంతో ఎంపీపీ హామికి గండి పడింది.ఇక చేసేది లేక కొంతమంది ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రాన్ని మనమే బాగు చేద్దామన్న సంకల్పానికి ఊపిరి పోశారు. సుమారు 60వేల రూపాయలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమకూర్చగా భవనంలోని తలుపులు,కిటికీలు, ద్వారబంధములు అమర్చడమే కాకుండా భవనం మొత్తానికి రంగులు వేయించి ఆకర్షణీయంగా తీర్చి దిద్దారు. ఉపాధ్యాయులు చూపిన చొరవ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

తెగుళ్ల నివారణకు బీజామృతంతో నారుశుద్ధి తప్పనిసరి

ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ నారాయణమ్మ

వేపాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : వరిలో తెగుళ్ల నివారణకు బీజామృ తంతో నారు శుద్ధి తప్పని సరని ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ పి.నారాయణమ్మ అన్నా రు. మండలంలోని చినగు డిపాల గ్రామానికి చెందిన రైతు బోజంకి నారాయణ పొలంలో సోమవారం వరి నాట్లు వేశారు. ఈ సందర్భం గా వరి నాట్లు వేసే ముందు నాణ్య మైన బీజామృతంతో వరి నారును శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ బీజామృతంతో వరి నారును శుద్ధి చేయడం వల్ల నారు నుండీ భూమీ నుండి ఆశించే తెగుళ్లను నివారించవచ్చునన్నారు. అలాగే నారు కొసలు తుంచి నాట్లు వేయడం వల్ల కాండం తొలుచు పురుగును గుడ్డు దశలోనే గుర్తించి నివారించవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో ఎం.టి సన్యాసమ్మ, ఐసీఆర్పీ వెంకటరమణ, ఎస్.హెచ్.జీ మహిళా రైతులు పాల్గొన్నారు.

గోదారి పరవళ్ళు

గోదావరికి పెరుగుతున్న వరద ఉధృతి.

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

కాటన్ బ్యారేజ్ వద్ద 13.10అడుగుల నీటిమట్టం.

సముద్రంలోకి 11.85లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల

విపత్తుల సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

సహాయక చర్యల్లో 5 ఎస్ డి ఆర్ ఎఫ్, 4 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు

రాజమహేంద్రవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : గోదావరి ఉధృతి రోజురోజుకీ పెరుగుతోంది. వరద నీరు పోటెత్తడంతో గోదావరిని అనుకుని ఉన్న లంక గ్రామాలు నీటి మునిగాయి. అలాగే వరద ఉధృతికి లంకభూముల్లో కూరగాయలు, ఆకుకూరలు తదితర పంటలు కూడా నీటమునిగాయి. ఇప్పటికే గోదారి ఎగుపరివాక ప్రాంతమైన భద్రాచలంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయగా ధవలేశ్వరం ఆనకట్ట వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరి పరవళ్ళు తొక్కుతున్నదంతో విపత్తుల సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సహాయక చర్యల్లో ఐదు ఎస్.డి.ఆర్.ఎఫ్, 4 ఎన్‌డిఆర్ బృందాలు సహాయ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ధవళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో లంక గ్రామవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ తూర్పుగోదావరి జిల్లా కోనసీమ జిల్లా కలెక్టర్లు విపత్తుల నిర్వహణ సంస్థ ప్రతినిధులు కూడా హెచ్చరిస్తున్నారు. ఒకవైపు ఉపరితల ద్రోణి మరొకవైపు వరద ఉధృతితో తూర్పు గోదావరి జిల్లాతో పాటు కోనసీమ జిల్లాలోని లోతట్టు ప్రాంతవాసులు క్షణక్షణం భయంభ యంగా గడపాల్సి వస్తుంది. గోదావరి ఎగువ పరివాహక ప్రాంతాల్లో గత మూడు ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నదికి వరద ప్రవాహం గంటగంటకూ పెరుగుతోంది. ఎగువ నుంచి వరద నీరు భారీగా ధవలేశ్వరం బ్యారేజ్ కి చేరుకోవడంతో ఆనకట్ట వద్ద ఉరకలేస్తుంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద స్వల్పంగా పెరిగి సోమవారం రాత్రి 13.30 అడుగులకు చేరింది. దీంతో అధికారులు 175 గేట్లు ఎత్తి 13 లక్షల క్యూసెక్కులకు పైగా మిగుల జలాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. మంగళ వారం ఉదయం నాటికి ధవళేశ్వరం ఆనకట్ట వద్ద రెండో ప్రమాద హెచ్చరికను జారీచేసే అవకాసం ఉందని జలవనరులశాఖ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణలోని భద్రాచలం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. భద్రాచలం వద్ద సోమవారం సాయంత్రం 6గంటలకు 49.10 అడుగులకు చేరింది. 10,22,233 క్యూసెక్కుల నీరు డిచార్జ్ అవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా ఏజెన్సీలో వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి. ఇక అల్లూరి జిల్లా ఏజెన్సీలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. ఇక అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లంక గ్రామాలకు వరద తాకిడి పెరిగింది. పి.గన్నవరం మండలంలో నాలుగు లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు నాటుపడవల పైనే రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా శబరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోవైపు అల్లూరి జిల్లాలోని చింతూరు ఏజన్సీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నాయి. అనేక గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెగని వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. శబరి, గోదావరి నదులలో నీటిమట్టం పెరుగుతుండడంతో అధికా రులు అప్రమత్తమయ్యారు. లోతట్టు గ్రామాల ప్రజలకు అధికారులు ముందస్తు హెచ్చరికలు చేశారు.

మాత, శిశు మరణాల నియంత్రణకు కిల్కారి సేవలు

రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ లంకపల్లి రాజు

విశాఖపట్నం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : మాతా శిశు మరణాల నియంత్రణకు కిల్కారి సేవలు దోహదపడతాయని, రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ లంకపల్లి రాజు అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు శిశువుల ఆరోగ్యం పై భారత ప్రభుత్వం ప్రత్యకమైన దృష్టి సారించింది. మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాల పై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ కాల్స్ అందించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. గర్భవతి గా వున్నప్పుడు స్థానిక ఏఎన్ఎం దగ్గర గర్భస్థ వివరాలను నమోదు చేయించుకొనేటప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయి. గర్భవతులలో తలెత్తే ఎన్నో సందేహాలను నివృత్తి చేసే విధంగా ఈ వాయిస్ కాల్ సందేశం ఉంటుంది. మహిళ గర్భం దాల్చిన నాలగవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు, బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకు 72 సార్లు వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేసారు. ఈ కాల్ సమయం సుమారు 1 నిమిషం 30 సెకండ్లు కావున ప్రతి గర్భవతి పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి అని తెలియచేసారు. ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు నమోదు కాబడిన ప్రతి గర్భవతి కి 01244451660 నెంబర్ నుంచి వాయి స్ కాల్ వస్తుందని ఆ ఫోన్ లిఫ్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రోగ్రాం అధికారులు, డా.ఎస్.జీవన రాణి, డా.బి.ఉమావతి, కె.ప్రశాంత్, అర్మన్, బిజినెస్ అనలిస్ట్, ఆర్.మోహన రావు, రీజినల్ ప్రోగ్రాం అధికారి, కె.ధర్మేంద్ర, ఐ.మనోరమ, శశి భూషణ్, మణి కుమారి, నాగభూషణం, పాల్గొన్నారు.

ఎర్ర కాలువ ఏటిగట్లు ఆధునీకరణ అంశంపై

సిఎంతో చర్చించిన మంత్రి దుర్గేష్

వరద ఉధృతి కారణంగా రైతు నష్టపోయిన ప్రతి ఎకరాకు ఇన్పుట్ సబ్సిడీ అందించే చర్యలు చేపడతాం.....

రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఎర్ర కాలవ వరద ఉధృతి వలన పంట పొలాలు నష్టపోవడమే కాకుండా గ్రామాల్లోనికి నీరు చేరి ఇల్లు కూడా దెబ్బతినే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎర్రకాలువ వరద నియంత్రణకు శాశ్వత పరిష్కా రం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుం దని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమ వారం మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గంలో తాళ్లపాలెం, కాల్దారి, సూర్యరా వుపాలెం, కానూరు గ్రామాల్లోని వరద ముంపు ప్రాంతంలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికా రులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తాళ్లపాలెం, కాల్దారి, సూర్యరావుపాలెం, కానూరు వరద ముంపు ప్రాంతంలోని గ్రామాల్లో పర్యటించి స్వయంగా గ్రామాల్లోని వీధులు జలమయం కావడంతో మోకాలు లోతువున్న ఆ నీటిలోనే ఇంటింటికి తిరిగి ప్రజలను పరామర్శించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సంద ర్శించి ప్రజలకు అందుతున్న మౌలిక సదుపా యాలు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యులు వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎర్రకాలువ వరద ఉధృతి వలన వేలాది ఎకరాల పంట నష్టంతో పాటు గ్రామాల్లో నీరు చేరి ప్రజ లు చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఎర్ర కాలువ వరద నియంత్రణకు శాశ్వత పరిష్కారం దిశగా ఏటి గట్టు పటిష్టత చేసే విధంగా ఆధునీ కరణ పనులను ప్రభుత్వం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత గత ప్రభుత్వం గడచిన ఐదేళ్లలో ఎర్ర కాలువ వరద నియంత్రణ పటిష్టతకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. భవిష్యత్తులో ఎర్రకాలు వరద ముంపు నివారణే లక్ష్యంగా బలహీనమైన ఏటిగట్ల ను పటిష్టత పరిచే విధంగా కార్యాచ రణతో ఆధునికరణ పనులను చేపట్టడం జరుగుతుంద న్నారు. ఎర్ర కాలువ ఆధునికరణపై ఉదయం అసెంబ్లీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట సబ్ కలెక్ట ర్ అశుతోష్ శ్రీ వాత్సవ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆర్వి రమణ నాయక్, మండల ప్రత్యేక అధికారి ఏ.దుర్గేష్, తాహసిల్దార్ వి.నాగభూ షణం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంపు మండలాల్లో

ప్రత్యేక విధులు

- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

కూనవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : వరద సహాయ సహకారాలు సకాలంలో అందించే విధంగా నాలుగు మండలాలకు జేసి, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్ మొదలగు నలుగురు ఐఏఎస్ అధికారులను, నలుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కూనవరం మండలం తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికా రులతో వరద సహాయక చర్యలపై, కంట్రోల్ రూమ్ విధుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలలో ఎప్పటికప్పుడు వరద సహాయక చర్యలు చేపట్టే విధంగా లాంచీలు, నాటు పడవలు, కూరగాయలు, బియ్యం, కందిపప్పు, టార్పాలిన్లు, డీజిల్, పెట్రోల్ పోలీస్, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ టీములు, రెవెన్యూ శాఖ సిబ్బంది అధికారులు అందరూ కలిసి వరద బాధితులకు సహాయపడే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. కూనవరం మండలంలోని కంట్రోల్ రూమ్‌లో 24/7 విధులు నిర్వహించే విధంగా సిబ్బందిని కేటాయించాలని ఆదేశిం చారు. సెల్ టవర్లు నిరంతరము పని చేసే విధంగా చూడాలని, విద్యుత్ సౌకర్యం లేకపోతె వాటికి అవసరమైన జనరేటర్లు, ఆయిల్ ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వరద బాధితులకు సహాయం చేసే ప్రతి వాటిని రశీదు తీసుకో వాలని ఆదేశించారు. మండలంలో ఏర్పాటు చేసిన జనరేటర్లు, విద్యుత్ ఫీడర్లు గూర్చి ఆరా తీశారు. విద్యుత్ ఇస్తున్న, తొలగిస్తున్న సమయాలను ముందుగానే ఆయా గ్రామ ప్రజలకు తెలియపరచాలని ఆదేశించారు. వరదల్లో చిక్కుకున్న బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చే విధంగా ఎన్డిఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందిని అవసరమైన ప్రాంతాలలో సిద్ధం చేయడం జరిగిందన్నారు. బియ్యం, కూరగాయలు, కందిపప్పు, వంటనూనె ప్రతి వరద బాధితులకు నిష్పక్షపాత0గా, వివాదాలకు తావు లేకుండా అందించే బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేసారు. కంట్రోల్ రూమ్‌లో వరద సహాయక చర్యలకు సంబంధించిన వివరాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కూనవరం, విఆర్‌పురం, మండలాలలో వరద ప్రాంతాలను జిల్లా కలెక్టర్ తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరు చైతన్య ట్రాక్టర్ పై వెళ్లి వరద బాధితులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్శనలో రంపచో డవరం ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికా రి కావూరి చైతన్య, ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటే0డి0ట్ టిఎస్ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి యూసఫ్, తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో ఎ.లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81 ఫిర్యాదులు

విశాఖపట్నం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : విశాఖ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81 ఫిర్యాదులు వచ్చా యి. అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రాత భాగ్చి, ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 81 మంది ఫిర్యాదు దారులు చేయగా, తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికా రులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాది దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్‌తో పాటు జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్. కే.ఫక్కిరప్ప, నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.

నిర్వాసితుల కష్టాలు తీరే మార్గం లేదా?

వి.ఆర్.పురం. జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : వర్షాకాలం రైతులకు పంటల కాలం నిర్వాసితులకు సామాన్లు సర్దుకునే కాలం. ప్రతి ఏడూ ఇదే పంచాయతీ..? ఎన్నిసార్లు ఎన్ని ప్రభుత్వా లు మారినా వీళ్ళు కష్టాలు మార్గం దొరకడం లేదు. ప్రతి ఒక్కడు పైపై కబుర్లు చెప్పే వారే గాని పరిహారం ఇచ్చి ఉద్ధరించే వారు లేరు. ప్రభుత్వాలు మారిన ముఖ్యమంత్రి లు మారిన కొత్త పార్టీలు పుట్టిన కొత్త నేతలు... వచ్చిన పోలవరం నిర్వాసితులను పుట్టిముంచిన వారే కానీ అదుకున్నవారు లేరు..ఎన్నికల్లో నిర్వాసితులను ప్రతిఒక్కరు లెక్చర్‌లు(సొల్లు కబుర్లు)ఇచ్చేవారే అధికారం చేపట్టిన తర్వాత లెక్కచేయనివారే అందరు. ప్రతి సంవత్సరం మూడు నెలలు ముంపుమండలలకు గోదారి వరద సెలవులు. ఇస్తారు. అన్ని కుటుంబాలకు స్టోర్ బియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నటారు. ప్రతిపక్ష నేతలుగా ఉన్నప్పుడు నిర్వాసితులకు అందని సాయం గురించి కేకలు వేసి అధికారంలోకి రాగానే అలసిపోతారు.ముసలోళ్ళ పాటి విలువకూడా నిర్వాసి తులకు లేదంటే అతిశయోక్తి కాదేమో..? వారికి ఇచ్చేందుకు ప్రతి నెల రాష్ట్ర వ్యాప్తంగా రమారమి 3వేల కోట్లా రూపాయలు వెచ్చించి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. వీరికి కేటాయించిన నిధులు పది నెలల సొమ్ము 45.కాంటూర్ వరకు పరిహారం ఇవ్వవచ్చు. వృద్ధుల సొమ్ము ఇమ్మని కాదు అన్ని పార్టీల ప్రభుత్వల చిత్త శుద్ధి ఏపాటిదో గమనించాలి. నిర్వాసితులంటే ఎవ్వరికీ పట్టదు? పదిసార్లు ముంచితే వాళ్లే పోతారని నాయకుల భావన అనుకుం టా.?ఎన్ని ఏళ్ళు ఎన్ని సార్లు ఈ బాధలు నరకంలో ఉండడం .కొందరు బాధిత ప్రజలు ప్రభుత్వం నుంచి పరిహారం రాదని కష్టమని నిర్ణ యం చేసుకు ని వరదల్లో పరిహారం గురించి అడగటం మానేసి మాకు పట్టా లు(తర్బాన్లు) ఉల్లిపాయలు రాలేదు బియ్యం ఇవ్వలేదని అడుతున్నారుగాని ఈ ఇబ్బందులు ఎందుకు పడుతుంది .దేని వల్ల ప్రతి ఏడూ ఈ నష్టాలు కష్టాలు అని మర్చిపోయేటట్టు చేసిన నేతలకు నమస్కారాలు పరిహారం అన్నది ఎటకారం అయిపోయింది. నష్టానికి ప్రతిఫలం అన్న విషయం నాయకులు మరిచి పోయారు ఇవ్వలేనప్పుడు కట్టడం ఎందుకు అదే పరిహారం ఇవ్వలేనప్పుడు ప్రాజెక్టు కట్టడం ప్రాజెక్టు మునుగుతున్న నిర్వాసులకు పరిహారం ఇవ్వడం చేతగానప్పుడు ప్రాజెక్టు కట్టడం ఎందుకు..?సామాన్యడు చిన్న తప్పు చేస్తే శిక్ష విధించే ప్రభుత్వం కోర్టులు ..ఇంత పరిసరాల విధ్వంసం జరుగుతుంటే కనీసంలో విధ్వంసం నష్టపోతున్నా ప్రజలను పట్టించుకోని ప్రభుత్వాలని ఏమనాలి ఈ ప్రాజెక్టు లో నష్టపోయిన వారిలో ఎనభై శాతం మంది గిరిజ నులే వారి బ్రతుకులు చక్కదిద్దేందుకు కూడా ప్రయత్నాలు అంతంత మాత్రమే పునరావాసం కల్పించకుండా ప్రాజెక్టు కట్టవద్దని దశాబ్ద కాలం క్రితం కోర్టులు చెప్పినా అది పట్టించుకోని ప్రభుత్వా లు అన్ని కూడా? భూములు ప్రాజెక్టు వాటర్‌లో మునిగితే రైతుకు బువ్వ ఎట్లా వస్తది ప్రతిదానికి భూములు లేనప్పుడు వ్యవసాయం చేసుకునేది ఎక్కడ బ్రతుకుతాడు పోనీ పునరావాసం కల్పించారా..? ఆ కల్పనలో ఎన్ని అభూత కల్పనలు ఉన్నాయో?

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

దుంబ్రిగూడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : మండలంలో ఆధార్ శిబిరాలను మంగళ వారం నుంచి ఏర్పాటు చేయనున్నామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జయ ఉమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమ వారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ కార్డులో చిన్నారుల చిరునామతోపాటు సమగ్ర వివరాల నమోదుకు క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో సర్వేను చేపట్టడం జరిగిందని చెప్పారు. పదేళ్లలోపు చిన్నారులతో పాటు ఆపై ఆధార్ సమగ్రంగా అప్డేట్ చేసుకోవడానికి వీలు కల్పించామన్నారు.ఇందులో భాగంగానే అరమ, గేదల బంధ, అరుకు, గుంట గన్నెలలో ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామంలో పందులు స్వైర విహారం

ద్వారక తిరుమల, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఏలూరు జిల్లా ద్వారక తిరుమల గ్రామంలో పందులు స్వైర విహారం ద్వారకత మల పురవీధుల్లో పందులు ఏదేచి గా తిరుగుతున్న వీటివలన సీజన్లో వచ్చే వ్యాధులు డెంగ్యూ మలేరి యా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తీవ్ర ఆరోపణ లు చేస్తున్నారు భయం గుప్పెట్లో ద్వారక తిరుమల ప్రజలు వాతావరణ వల్ల అధిక వర్షం ప్రభావంలో ప్రజలు తీవ్రంగా వ్యాధులు మారిన పడుతున్నారని భయంతో బెంబేలు పందుల సంచారముపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ముంపుమండల ప్రజలను

ఆదుకోండి

కూనవరం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : భారీ వర్షాలు గోదావరి వరదలు సందర్భంగా కూనవ రం మండలం పెద్ద ఆర్కుర్ గ్రామపంచా యతీలోని గోదావరి వరదకు ముంపుకు గురి అయిన పెద్ద ఆర్కుర్, రేపాక ,భగవాన్ పురం క్రింది గుంపు గ్రామాలును సందర్శించిన పెద్ద ఆర్కూర్ సర్పంచ్ నాగమణి గత కొన్ని రోజులుగా భారీ వర్షాల కారణంగా రెండు రోజుల నుండి గోదావరి శబరి నదుల వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్న సందర్భంగా తన పంచాయతీలోని గ్రామ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని మరియు వరద ఉధృతికి ప్రజల నివాస ఇండ్లు ఏమైనా ముంపుకి గురి అయ్యాయా అని అక్కడ ప్రజలను కలిసి అడగగా మాకు రెండు రోజుల నుండి కరెంటు లేక చిమ్మ చీకట్లో ఉంటు న్నామని కనీసం కిరోసిన్ కూడా ఇవ్వలేదు అని ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చినారు కనుక రేషన్ బియ్యం తో పాటు కందిపప్పు మంచి నూనె ,పాల ప్యాకెట్స్ ,కిరోసిన్ టార్పాలిన్, ఇవ్వాలని సర్పంచ్ అన్నారు మండలంలోని వరద పరిస్థితిపై గత అనుభవాలు దృష్టిపెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన కూడా, ప్రతి సంవత్సరం వరదలకు ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ముందస్తు చర్యలు తీసు కుంటామని పేరుతో సమావేశాలు గ్రామ సభలు పెట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప, గిరిజన ప్రాంత ప్రజలకు ఒరిగినది ఏమీ లేదని ఆమె అన్నారు ప్రతి గోదావరి వరదలకి గిరిజన ప్రజలు తన ఇల్లు వరదకు ముంపులు గురై తీవ్ర ఇబ్బంది పడుతూ వేల కుటుంబాలు కనీసం టార్పాలిన్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో అధికారులు ప్రభుత్వం మీనమేషాలు లెక్కేస్తున్నా రని ఆమె అన్నారు ,వరద బాధితులను ఆదు కుంటామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వరద సహాయక చర్యల్లో ఉత్తి మాటలు తప్ప సహాయం చేయడంలో విఫలమయ్యారని ఆమె అన్నారు, గిరిజన గ్రామాలలోని రెండు రోజుల నుంచి కరెంటు లేక ప్రజలు చిమ్మ చీకట్లో ఉంటున్నారని కానీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు అని ఆమె అన్నారు, కనుక అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు వరదచాయక చర్యలు కావల సిన ఏర్పాట్లు అన్నీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమ్మాజీ స్థానిక సిపిఎం నాయకులు ఎక్స్ ఎంపీటీసీ పా యం సత్యనారాయణ, గిరిజన సంఘం నాయ కులు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

బాపట్ల జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వా రా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. 83 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మం డల స్థాయి అధికారులతోనూ అప్పటికప్పుడే మాట్లాడి పరిశీలనకు ఆదేశించారు. మరికొన్నింటిని విచారించాలని సూచిం చారు. ప్రభు త్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకోక పోవడం ఏమిటని పలువురు తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ మందలిం చారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసు కోవాలని డిఆర్ఓను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షిం చాల్సిన బాధ్యత తహసిల్దార్ లు, ఆర్డీవోలపై ఉందన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సాగర్ మాల కింద ఆక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలన్నారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలనా న్నారు. అలాగే చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం ఏ ఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత నివేదికలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయన్నారు. పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు.సి సి ఆర్ సి కార్డుల జారీలో అధికారులు నిర్లప్తం చేయరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. తహసిల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కవితా సారథి దాశరథి

బాపట్ల జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఎవరు కాకతి! ఎవరు రుద్రమ! ఎవరు రాయలు! ఎవరు సింగన! వెలుగు నేనే! తెలుగు నేనే! అంటూ తెలుగు భాష పై తనకున్న సాధికారతను ధైర్యంగా ప్రకటిం చుకున్న ఆంధ్ర కవితా సారథి దాశరథి అని రావూరి నరసింహ వర్మ గుర్తు చేశారు. బాపట్ల సాహితీ భారతీ ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతీ కార్యాలయంలో జరిగిన దాశరథి 99వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. దాశరథి అగ్ని ధార, రుద్రవీణ, ఆలోచనా లోచనాలు, తిమిరంతో సమరం, వంటి కావ్యాలు రచించారని వారు దాదాపు 300ల పైచిలుకు సినిమాలకు 2000లకు పైగా పాటలు రచించారని వివరించారు. సాహితి భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ దాశరథికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా లభించిందన్నారు. వారు కళా ప్రపూర్ణ ఆంధ్ర ,ఆగ్రా ,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల డాక్టరేట్ బిరుదులతో సత్కరింపబడ్డారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా కూడా వారు విరాజిల్లారని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరథి ఉర్దూ మహాకవి గాలిబ్ రచించిన "దీవానా ఏ గాలిబ్" అనే కావ్యాన్ని "గాలిబ్ గీతాలు "అనే పేర తెలుగులో అనువదించారని తెలియజేశారు. దాశరథి రా రా కృష్ణయ్య ,మదిలో వీణలు మ్రోగే, మనసే కోవెలగా, పాడెద నీ నామమే గోపాలా, విరిసిన వెన్నెలవో, ఓ చెలి కోపమా, రాశాను ప్రేమలేఖలెన్నో, ఏదివిలో విరిసిన పారిజాతమో ,ఏ శుభ సమయంలో, తనివి తీరలేదే, నీలోన నన్నే నిలిపేవు నేడే ,వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. ఈ సభలో పువ్వాడ వెంకటేశ్వర్లు కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అధిక వర్షాలకు వెద వరి రైతులు
తగు జాగ్రత్తలు తీసుకోవాలి

బాపట్ల జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : గత కొన్ని రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వలన వెద వరి సాగు వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు రామ కోటేశ్వరీ అన్నారు.వెద వరి విత్తుకొని మొలక రాని పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించినట్లైతే మొలక రావటానికి అవకాశముంది అన్నారు.విత్తనం పది నుంచి 30 రోజులైన పొలాల్లో నిల్వ నీటిని తీసివేయాలన్నారు.వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి ఓక బస్తా డీ. ఏ.పీ.,25 కిలోల యూరియా,20 కిలోల మురేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు.వర్షాలు తగ్గిన తర్వాత వెద వరి విత్తనం 15 నుంచి 20 రోజులైన పొలాల్లో 100 మిల్లి లీటర్ బిస్పైయిరిబాక్ సోడియం పది శాతం ఎస్ ఎల్ లేదా ట్రయా ఫామోస్ ప్లస్ ఐదాక్సి సల్ఫురాన్ 30 శాతం మందును 90 గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటిని కలిపి కలుపు నివారణకు పిచికారి చేసుకోవాలి అన్నారు. వర్షాలు తగ్గిన తరువాత వెదవరి విత్తన 25 రోజులు నుంచి 30 రోజుల మధ్యలో 8 గ్రాములు మెట్ సల్ఫురాన్ మిథైల్ ప్లస్ క్లోరి మురున్ మందులు ఎనిమిది గ్రాములు ఎకరాకి 200 లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.

శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ

విజయవాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిం దగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో సోమవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పా రావు చేతులు మీదగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్న మెంట్ హాస్పటల్ దగ్గర అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. గత మూడునర్ర సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, పబత్తి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలి
ఎంపీడీవో పివీఎస్ నాగేశ్వరావుకు జన్మదిన శుభాకాంక్షలు

తిరువూరు జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలంలో ఎంపీడీవో గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ పివీఎస్ నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లా లని మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని తిరువూరు మండల ప్రాంత ప్రజలు సహచర ఉద్యోగులు కోరుకుంటున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల మన్నన పొం దుతూ అలసత్వం లేకుండాప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు గడించారు. ఎంపీడీవో పివీఎస్ నాగేశ్వరావు సోమవారం తిరువూరు పట్టణంలోని స్వ చ్ఛంద సేవా సంస్థ వారి భగవాన్ శ్రీ రమణ మహర్షి అంధుల మానసిక వికలాంగుల అనాథ బాలల వృద్ధుల దివ్యాంగుల సేవా ఆశ్రమం లోని మానవసేవయే మాధవసేవ అన్నస్ఫూర్తితో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. వారికి ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
ఘనంగా జరపాలి

బాపట్ల జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : స్వాతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలిసి పోలీస్ కవాతు మైదానాన్ని పరిశీలించారు.స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పండ్రాగస్టు రోజున వర్షాలు కురిసినప్పటికీ వేడుకలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వేడుకల నిర్వహణ కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. వేడుకలు ప్రారంభించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు నుంచి జాతీయ గీతాలాపన కార్యక్రమం వరకు చేపట్టే అన్ని అంశాలపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఘనంగా ఆహ్వానించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగు నీటి సమస్య రానివ్వరాదన్నారు. వేదిక ఏర్పాటు, అలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. వేడుకలు వైభవంగా జరపడానికి అన్ని విభాగాల అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో హిల్ విద్యార్థులకు పథకాలు

ఆగిరిపల్లి జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు కంఠిరవ స్టేడియం లో ఈనెల 15 నుండి 17 వరకు జరిగిన 13వ జాతీయ జూనియర్ మరియు సబ్ జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల్లో మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ అంధ పాఠశాల కు చెందిన జాలా వరలక్ష్మి కి లాంగ్ జంప్ విభాగం లో జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం-రజత పతకం లభించింది. 1500మీటర్ల పరుగు పందెంలో కె. సునీల్ తృతీయ స్థానం సాధించి కాంశ్య పతకం పొందగా సి. హెచ్. ప్రవీణ్ 5వ స్థానం లో నిలిచాడని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్యప్రసాద్ తెలిపారు. సాధారణ విద్య, కంప్యూటర్ విద్య, బ్రెయిలీ లిపి, సంగీతం తో పాటు క్రీడారంగం లో కూడా అంధ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో హీల్ ఇండియా అధ్యక్షులు రామావతార్ యాదవ్ (ఎ పి మాజీ డి. జి. పి) కార్యదర్శి తాతినేని లక్ష్మి, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ బి. సాయి బాబు, ఆంధ పాఠశాల చీఫ్ ఇన్స్ట్రక్టర్ సుఖవాసి. రుష్మంత్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు ఎస్. నాగరాజు, సి. హెచ్. ప్రభుదాస్, అథ్లెటిక్స్ కోచ్ ఏ. శ్రీనివాసరెడ్డి, ట్రైనర్ కె. నాంచారమ్మ, ఆడిటర్ జి. రాజశేఖర్, అకాడమిక్ ఇంచార్జ్ ఎం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని
నిరసన కార్యక్రమం

అద్దంకి జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : : ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న 6వారాల బిల్లులు ఇవ్వాల ని, ప్లే సిప్లులు ఇవ్వాలని, ఉపా ధిపనులు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు అ ద్దంకి ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధ ర్నా మరియు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు తం గరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూ డు నెలల కాలం నుండి ఉపాధి కూలీలు చేసిన పనికి ఆరు వారాల బిల్లులు బకాయి ఉన్నాయని బకా యిల వెంటనే ఇవ్వాలని అదేవిధంగా కూలీలకు ప్లేసిప్లు ఇవ్వాలి. ఎన్నికల అనంతరం నిలుపుదల చేసిన ఉపాధి పనులు తిరిగి మరల చేపట్టి పేదలకు పనులు కల్పించాలని పట్టణంలో నివసిస్తున్న పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమం అనంతరం మండల తహసిల్దార్ మరియు ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అద్దంకి మండల కార్యదర్శి మొండ్రు సుబ్బారావు, మండల అధ్యక్షులు కె హనుమంతరావు, మహిళా సంఘం నాయకులు కే ప్రమీల, యేసుమని, తంగిరాల రాణిమ్మ, తదితరులు పాల్గొన్నారు

గోవుల గ్రాసమునకు
10,000 రూపాయల అందజేత

ఆగిరిపల్లి, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఆగిరిపల్లి లోని శోభనాద్రి లక్ష్మీ నృసిహ స్వామి వేద శాస్త్ర పాఠ శాలలో గోవుల గ్రాసమునకు అమెరికాలో స్థిరపడిన జూలూరు స్వరాజ్ కిషోర్ 10,000 రూపాయలు ఆయన పిన తండ్రి జూలూరు శోభనాచల గుప్త చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి సూరి శర్మ స్వరాజ్య కిషోర్ ను అభినందిస్తూ పాఠశాలలో షుమారు 50 గోవులు ఉన్నాయని వాటి సంరక్షణకు కిషోర్‌ను స్ఫూర్తిగా తీసుకొని మరి కొందరు దాతలు ముందుకు రావలసిం దిగా కోరారు. ఈ కార్యక్రమంలో యండూరు చంద్రశేఖర్, కేతేపల్లి చంటి, జూలూరు చంద్రమౌళీ శ్వరరావు, జూలూరు కోటేశ్వరరావు, మోటమర్రి గోపాలకృష్ణ పాల్గొన్నారు

సైడ్ డ్రైన్లలో వాటర్ పైపులైన్లు లేకుండా చూసుకోండి
ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ అధికారులకు ఆదేశాలు

విజయవాడ, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ తన పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం కెటి రోడ్డు, మిల్క్ ప్రాజెక్ట్, లంబాడి పేట, సితార జంక్షన్ నుండి గొల్లపూడి రోడ్డు వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సైడ్ డ్రైన్ లలో మంచినీటి పైపులను పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బంది విస్తృతంగా సైడ్ డ్రైనలలో మంచినీటి పైప్లైన్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇంకాను చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, జులై 30 కల్లా ఎట్టి పరిస్థితుల్లో సైడ్ డ్రైనలలో మంచినీటి పైప్లైన్లు ఉండకూడదని, వాటర్ పైప్లైన్లు ఎక్కడ లీకైన, వెంటనే మరమ్మతులు చేయాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి సర్ఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా మేజర్, మీడియం మైన డ్రైనలలో కూడా పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ, నెలాఖరికల్ల డ్రైనలలో పూడికలు మొత్తం క్లియర్ చేసేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

ద్విచక్ర వాహనం నడిపేవారు
హెల్మెట్ ధరించాలి

చీరాల జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని ప్రముఖ న్యాయవాది సీ హెచ్.రామారావు అన్నారు. సోమ వారం చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యం లో మండల పరిధిలోని ఈపూరు పాలెం గ్రామం కూరగాయల మార్కెట్ కూడలి వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్మెట్ వాడకం పై అవగా హనతో పాటుగా, మారిన నూతన చట్టాల కనుగుణంగా హెల్మెట్ లేని వాహనదారులకు భారీగా జరిమా నాలు విధించబోతున్నారని,డ్రంక్ అండ్ డ్రైవింగు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాల గురించి వాటికి విధించబోయే జరిమానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ పి. యల్ వి.యస్.డి మతీన్ ,ఈపూరుపాలెం పోలీసు స్టేషన్ కానిస్టేబుళ్లు,స్తానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బోధన అభ్యాసన సామాగ్రి తయారీ విధాన ప్రదర్శన

అద్దంకి జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : జాతీయ విద్యా విధానం (యన్. ఈ.పి) 2020 ప్రవేశపెట్టి 4వ వా ర్షికోత్సవం సందర్భంగా బాపట్ల జి ల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ఏ.పి.సి సూచనల మేర కు అద్దంకి మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల కట్టకిందపాలెం నందు ఉపాధ్యాయులు స్థానిక వన రులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శించటం జరి గింది.ఈ కార్యక్రమానికి యంఈ ఓ.బి సుధాకరరావు పాల్గొని ప్రతి రోజు ఉపాధ్యాయులు బోధనలో అభ్యసనా సామగ్రిని ఉపయోగించి విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని తెలియజేసారు. అభ్యసనా సామాగ్రిని చక్కగా తయారు చేసిన ఉపాధ్యాయిని సందిరెడ్డి శ్యామలా దేవిని ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వి.సుబ్బారావు, ఉపాధ్యాయులు, సి.ఆర్.యం.టి. బి.పుణ్యవతి పాల్గొన్నారు.

యోగా వలన ఎన్నో ప్రయోజనాలు
-ఉద్యోగులకు యోగ

మచిలీపట్నం, జూలై 23, జర్నలిస్ట్ ఫైల్ : ఆరోగ్యమే మహాభాగ్యమని అంటూ జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్క ఉద్యోగి ఉచిత యోగ తరగతులలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతుంటామని వాటన్నిటిని అధిగమించడానికి, ఆరోగ్యం బాగుండాలన్న యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. నేడు అనగా మంగళవారం నుండి ప్రతిరోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు నగరం లోని జడ్పీ కన్వెన్షన్ హాలులో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ తరగతుల్లో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, డీఈఓ తాహెరా సుల్తానా, ఆర్డీవో ఎం వాణి ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, పార్వతి హెచ్ ఓ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయ్ , సి కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి డ్రామా పీడీ యువసేన జివి సూర్యనారాయణ డిపిఓ నాగేశ్వర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్ సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొలి మహిళా హెలికాప్టర్ పైలట్

అమ్మాయిలు ఆంక్షల సంకెళ్లు దాటి అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా దేశ రక్షణ వ్యవస్థలో భాగమైన త్రివిధ దళాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఆ మధ్య అవనీ చతుర్వేది ఒంటరిగా యుద్ధ విమానాన్ని నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. తాజాగా ఐఎన్ఎస్ రాజాలిహ ఎలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్లో శిక్షణ పొందిన అనామిక బీ రాజీవ్ అరుదైన ఘనతను సాధించారు. తమిళనాడు అరక్కోణంలోని నౌకాదళ ఎయిర్ స్టేషన్‌లో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సబ్-లెఫ్టినెంట్ హోదాలో ప్రతిష్ఠాత్మక 'గెల్డెన్ వింగ్స్'ను అందుకున్నారు. అనతరం భారత నౌకాదళంలో మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా నియమితులయ్యారు. దీంతో అనామిక.. సీ కింగ్స్, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్, ఎంహెచ్-60 ఆర్ వంటి హెలికాప్టర్‌లు నడపడానికి అర్హత సాధించిన మొదటి అమ్మాయి. ఈ విమానాలు యాంటీ వైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘా కోసం వాడతారు. ఇందుకోసం ఆమె 22వారాల కఠిన శిక్షణ పూర్తిచేసుకున్నారు. □

పిల్లలకు ప్రకృతిని పరిచయం చేస్తూ..

మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న పెద్ద చెట్ల గురించి చెప్పండి. గుర్తుకు రావడం లేదు కదూ! నగరాల్లో నివసించే వారికైతే అసలు ఉన్నాయో అన్న సందేహమూ కలుగుతుంది. ఇంత చిన్నవిషయమే తెలియకపోతే.. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో మాత్రం ఎలా తెలుస్తుంది అంటారు అశ్వతి జీరోమ్. తను ఆ జాబితాను తయారు చేయడమే కాదు.. పిల్లలకీ పెద్దవాళ్లకి ప్రకృతిని పరిచయం చేస్తున్నారామె. ఎలాగంటే..

చిన్నప్పటి నుంచీ పచ్చని మొక్కలు మధ్యే పెరిగారు అశ్వతి. ఆ వయసులోనే మొక్కల పేర్లు వాటి శాస్త్రీయనామాలతో సహా చెప్పగలిగేవారట. వాళ్లమ్మ బోటనీ గ్రాడ్యుయేట్. ప్రతి మొక్క గురించి ఆమె కథలుగా చెప్పేవారట. ఇక సెలవులకు అమ్మమ్మ వాళ్ల ఊరెళితే ఆవిడ పిల్లలందరికీ ఒక్కో చెట్టు బాధ్యత అప్పగించేవారట. దాని పెంపకంలో జాగ్రత్తలన్నీ అర్థమయ్యేలా చెప్పేవారట. అలా అశ్వతికి పచ్చదనంపై ప్రేమ ఏర్పడింది. ఈమెది కొచ్చి. హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో పిజి చేసి, కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. 2018లో ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫిఫ్టీట్రీస్' పేరుతో ఒక ఛాలెంజ్ చూశారామె. ఇందులో చెట్లతో పొటో దిగి, వాటి గురించి కొన్ని వాక్యాలు రాయాలి. అది ఆమెను బాగా ఆకట్టుకుంది. పైగా పరిచయం ఉన్నవనే. ఎక్కడ చెట్టు కనిపించినా ఫొటో దిగి, పోస్ట్ చేసేవారు. తెలియని వాటి గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడమే కాదు, ఒక్కో కాలంలో వాటిలో వచ్చే మార్పులు, ఏ కాలాల్లో పూలు పూస్తాయో, కాయలు కాస్తాయో కూడా తెలుసుకునేవారు. ఓ రోజు తన దగ్గరున్న సమాచారానికి ఆమే ఆశ్చర్యపోయారట. పుస్తకాలు

నిండిపోవడమే కాదు, ల్యాప్‌టాప్‌లోనూ బోలెడు ఫైళ్లు ఫొటోలు. ఈ సమాచారం అందరికీ అందించాలి అనుకున్నారామె. దీంతో లాక్‌డౌన్‌లో 'నరటీస్ ఆఫ్ కొచ్చిన్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీ ఏర్పాటు చేసి, ఆ వివరాలను అందులో ఉంచు తున్నారు. కొచ్చిలో ఉన్న ప్రతి చెట్టు గురించీ ఆమె చెప్పేయగలరు. అంతేకాదు, అవి ఎక్కడ్నుంచి వచ్చాయో, వాటి చరిత్రనూ సేకరించి చెబుతారీమె. మొక్కలు, పర్యావరణంపై అవగాహన కలిగించడానికి 'నో యువర్ నైబర్‌హుడ్', ట్రీ వాక్, పార్క్ వాక్ వంటివీ నిర్వహిస్తున్నారు అశ్వతి. పిల్లలు, పెద్దలను అలా ప్రకృతిలోకి తీసుకెళ్లి మొక్కలు, చెట్ల వివరాలను చెబుతారు. ప్రకృతిలో సేదదీరేలా చేస్తున్నారు. నేను ముంబయిలో పనిచేశా. అయిదేళ్ల తరవాత కొచ్చికి వస్తే, నగర రూపమే మారిపోయింది. చెట్లు, వృక్షాల స్థానంలో రోడ్లు, బిల్డింగులు, వంతెనలు వగైరా వచ్చాయి. అభివృద్ధి మంచిదే కానీ.. అలా చెట్లను నరుకుతూ పోతే కాలుష్యం పెరిగి, మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిపై అవగాహన ప్రతి ఒక్కరిలోనూ వచ్చినప్పుడే మార్పు సాధ్యమవుతుంది అనిపించింది. అందుకే వాక్‌లు నిర్వహిస్తున్నా అంటోన్న అశ్వతి ప్రయత్నం అభినందనీయమే కదూ! □

ఉప్పు ఏది వాడుతున్నారు?

ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో

అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?

రాతి ఉప్పు: హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

కోషెర్ సాల్ట్: ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లూ, గ్రిల్ వంటకా లకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

సెల్టిక్ సాల్ట్: లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది.

నల్లఉప్పు: దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

సీ సాల్ట్: ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు. □

ఆరోగ్యానికి ఇత్తడి

ఇత్తడి మూకిట్లో బియ్యప్పిండి ఉప్మా వండితే అద్భుతంగా ఉంటుంది. అందులో దిబ్బరొట్టే చేస్తే ఆ రుచి అమోఘం. కానీ ఇప్పుడెవరు ఇత్తడి పాత్రలు వాడుతున్నారని అంటారా? ఇప్పుడవే ట్రెండు. ఇత్తడితో చేసిన కుక్కర్లు, పోపుల పెట్టెల దగ్గర నుంచి క్యారేజీలు, గరిటెలు, గిన్నెలు, గ్రాసులు ఇప్పుడు ట్రెండుగా మారుతున్నాయి. ఇవి చూడ్డానికీ బాగుంటాయి. ఆరోగ్యానికి మంచిదన్న కారణంతో వీటికి ఆదరణా పెరుగుతోంది.

ఇలా చేస్తే ఒత్తిడి దూరం..

సురేఖా యాదవ్‌ది మహారాష్ట్రలోని సాతారా జిల్లా. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తిచేసి, తొలి మహిళా లోకోపైలట్‌గా నియమితుల య్యారు. మొదటిసారి రైలుని నడిపి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులని అందుకున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ని నడిపి మరో రికార్డునీ సొంతం చేసుకున్నారీమె. □

మొదటి మహిళ ..

నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం. కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ పక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది. చిన్న చిన్న **వార్మప్‌లు..** నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదే ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి.లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని **ఒత్తిడి మనకు** పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు.

ఇంటితోట పనితో ప్రశాంతత

కొన్ని దశాబ్దాలుగా ఆహారం కోసం మాత్రమే పెంచే ఇంటి తోట, ఆధునిక కాలంలో అలంకరణప్రాయంగానూ మారింది. ఏదేమైనప్పటికీ చిన్నాపెద్దా అంతా తోటపనిలో పాలుపంచుకుంటున్నారు. గార్డెనింగ్‌తో శారీరక ప్రయోజనాలతో పాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అధ్యయనాలూ చెబుతున్నాయి. .. మొక్కల చుట్టూ తిరుగుతూ పని చేయడం వల్ల మనకు తెలియకుండానే శరీరానికి చిన్నపాటి వ్యాయామం అయిపోతుంది. మట్టి తవ్వినప్పుడూ, వంగినప్పుడూ, మల్చ్ చేసేటప్పుడు, తేలికపాటి బరువు ఎత్తడం వంటివి అన్నీ మన శరీరానికి ఎంతో మేలుచేస్తాయి. ఇంటి తోటలో సమయం గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఎక్కడైనా వాపులు ఉంటే తగ్గుతాయి కూడా.. స్వచ్ఛమైన గాలి పెరగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పేర్కొంటోంది. తోటపనివల్ల విటమిన్-డి శాతం పెరుగుతుంది. జీవక్రియ కూడా మెరుగవు తుంది. నాడీవ్యవస్థ బలంగా మారు తుంది. ఇది పిల్లల్లో ఎముకల అభివృద్ధికీ, పెద్దవారిలో ఎముకలను బలోపేతం చేయంలోనూ తోడ్పడుతుంది. అంతేనా ఆరు బయట, బాల్కనీ, పోర్టి కోల్లో తోటను పెంచేవారిలో సూర్యకాంతి కారణంగా మెల టోనిన్ ఉత్పత్తవు తుందట. తద్వారా సెరటోనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రకు దోహదపడుతుంది.. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (పియన్ఎయస్) ప్రకారం తోటమట్టి నుంచి వచ్చే పరిమళాలకు కూడా కొన్ని దీర్ఘకాలిక రోగాలను నియంత్రణ చేయగల శక్తి ఉందట. పెద్దపేగు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుతుంది. తోటమట్టిలో ఉండే మంచి బ్యాక్టీరియా ఒత్తిడిని తగ్గిస్తుంది. □

నాణ్యతను తేల్చేస్తుంది !

వర్షాకాలంలో.. ఆకుకూరలు, కాయగూరలు, చేపలు, మాంసాహారంపై బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. అందుకే ఫ్రిజ్‌లోంచి తీసిన వెంటనే లేదా బజారు నుంచి తెచ్చిన వెంటనే వండేయడానికి సిద్ధపడిపోకుండా కాస్త వాటి నాణ్యతను ఆరాతీయండి. అదెలా అంటారా? ఇందుకోసం డిజిటల్ ఫుడ్ టెస్టర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మాంసం, వండ్లు, కాయగూరలని ఈ టెస్టర్‌తో గుచ్చి చూస్తే చాలు. ఇందులో మెతాదుకు మించి క్రిమిసంహారాల వాడకం ఉంటే ఆ విషయాన్ని తెరపై చూపిస్తుంది. అలాగే నీళ్ల పరిశుభ్రతనూ చిటికెలో చెప్పేస్తుంది. ఇవేకాదు బ్యాక్టీరియా వంటివి ఉంటే వాటినీ పసికట్టేస్తుంది. □

నైవేద్యం

ఆధ్యాత్మికం

ఒక విష్ణు భక్తుడు నిరంతరం నారాయణ జపంలో మునిగి తేలు తుంటాడు. ఆ తాదాత్మ్య స్థితికి ఆనందించి.. అతడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు స్వామి. భగవానుడి రాకను ఊహించని భక్తుడు ఆశ్చర్యపోయి, ఆయనకు ఏం సమర్పించాలా అని చుట్టూ చూశాడు. ఒకే ఒక్క అరటిపండు కనిపించగా పరవశించాడు. చిత్తంగా పండును వడేసి, తొక్కను భగవంతుడి నోటికి అందించాడు స్వామి పరమానందంగా తిని, క్షణంలో మాయమయ్యాడు. కొంతసేపటికి తెలివిలోకి వచ్చిన భక్తుడు తన తికమక పనికి చింతించాడు. మరోసారి నారాయణుడు ప్రత్యక్షమైతే ఇచ్చేందుకు వందల పండ్లు తెచ్చి, స్వామి కోసం సిద్ధం చేసుకున్నాడు. అతడి భక్తి చూసి, స్వామి ఇంకోసారి దర్శనమిచ్చాడు. ఈ సారి భక్తుడు జాగ్రత్తగా తొక్కను వడేసి, అరటి పండును మాత్రమే నోటికి అందించాడు. స్వామి వెంటనే ఉమ్మేయగా, భక్తుడు విస్తుపోయాడు. ఇంతకుముందు నువ్వు పారవశ్యంలో ఉన్నావు గనుక. తొక్కే అందించినా ఎంతో రుచిగా ఉండి, తినేశాను. కానీ ఇప్పుడు పండు నుంచి తొక్కను వేరుచేసే సాధనలో ఉన్నావే గానీ భక్తి లేదు. వేగంగా తొక్క తీసి, జాగ్రత్తగా అందించగలను అనే అతిశయం వల్ల.. ఇందులో రుచి లేదు. భక్తుడు ఏది ఇస్తున్నాడని కాదు, ఏ భావనతో ఇస్తున్నాడని చూస్తుంటాను. భక్తితో నివేదించింది నీళ్లే అయినా అమృత సమానం. నేను కోరేది ఆడంబరాన్ని కాదు, అచంచల భక్తిని అనేసి అంతర్ధాన మయ్యాడు. □

ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై హర్షం వ్యక్తం చేసినజిల్లాఎమ్మెల్యేలు

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణ రెడ్డి, బి.ఎన్ విజయ్ కుమార్, డా. ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎం. ఎం. కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు.

రాష్ట్ర చరిత్రలో చాలా శుభదినం ఎమ్మెల్యేలు సుజన చౌదరి, కామినేని శ్రీనివాస్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఏపీ చరిత్రలో చాలా శుభదినమని ఎమ్మెల్యే సుజన చౌదరి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అరాచక ఆటవిక పాలనలో రాష్ట్రం ఏమైందో చూశామన్నారు. అమరావతిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఇప్పుడు ఎన్డీఏ సర్కార్ భారీగా నిధులు కేటాయించిందని తెలిపారు. చట్టం ప్రకారం రావలసిన వాటినే తెచ్చుకోనే స్తోమత లేకుండా గత ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. లెఫ్ట్ కెనాల్ పూర్తయితే 25 నుంచి 30 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందన్నారు. సంపద సృష్టించడం చంద్రబాబుకు తెలుసన్నారు. అసలు అప్పులు ఎంత ఉన్నాయో ఆర్థిక మంత్రికి తెలియడం లేదన్నారు.

డబులింజన్ సర్కార్ ధమాకా ఏమిటో ఈ రోజు తెలిసిందని అన్నారు. ఎప్పుడూ లేనన్ని నిధులు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే లక్ష కోట్లు జీఎస్‌డీపీ పెరుగుతుందన్నారు. తద్వారా సంపద పెరిగి ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడ గలుగుతారని చెప్పారు. అక్కడ, ఇక్కడ ఎన్డీఏ సర్కార్ రావడం డబుల్ ఇంజన్ సర్కార్ స్పీడ్ అర్థం అవుతుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు.

నిధులు ఇవ్వడం సంతోషకరం: కామినేని శ్రీనివాస్

"ఏపీకి ఎప్పుడు లేనంత నిధులు ఇవ్వడం సంతోషకరం. ఏపీకి సంబంధించి పది అంశాలలో మేలు చేసే నిర్ణయాలు కేంద్ బడ్జెట్‌లో ఉన్నాయి" అని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు

కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కు పరిశ్రమపై నీళ్లు

ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

కడప (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర విభజన చట్టంలో కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమను పూర్తి చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఏటేటా బడ్జెట్లో కడప ఉక్కు పరిశ్రమపై నీళ్లు చల్లుతూనే ఉన్నారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు.

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ అన్నది, కడప స్థితిగతులనే మార్చి వేస్తుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా చేకూరుతాయని, నిరుద్యోగులకు కొంతవరకైనా ఉద్యోగ అవకాశాలు లభించి, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి కడుపు నింపే పరిశ్రమగా నిరుద్యోగులు గంపడఆశలతో ఎదురు చూశారని, 2024 25 బడ్జెట్లో కూడా వారికి నిరాశే మిగిలిందని, ఈ ప్రాంత నిరుద్యోగులు కన్నీళ్లు త్రాగి బ్రతకాల్సిందేనని ఆయన నిరాశ చెందారు.

కొడాలి నాని మాజీ పీఏపై దాడి

గుడివాడ (జర్నలిస్ట్ ఫైల్) : : కృష్ణా జిల్లా గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని మాజీ పీఏ ఆచంట లక్ష్మోజీపై గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. ప్రస్తుతం అతడు మచిలీపట్నం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల విభాగం ఆర్ఐగా పని చేస్తున్నారు. మచిలీపట్నం నుంచి విధులు ముగించుకుని సోమవారం రాత్రి రైలులో గుడివాడ వచ్చి స్టేషన్ పక్కనే సీఎస్ఐ చర్చి ఆవరణలో ఉన్న తన ద్విచక్ర వాహనాన్ని తీస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది. తనపై దాడి చేసింది ఎవరో తనకు తెలియదని, ఎలాంటి కేసులు వద్దని లక్ష్మోజీ తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి ఏలూరు రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. దాడి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు వెంటనే గుడివాడ చేరుకున్నారు. సీఎస్ఐ చర్చి వద్ద సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి వివరాలు సేకరించారు. తక్షణం చేపట్టాల్సిన చర్యలపై డీఎస్పీ పి.శ్రీకాంత్, సీఐ నాగదుర్గారావులతో కలిసి చర్చించారు.

రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీలు

పొలిటికల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్) : లోక్‌సభలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్డీయే కూటమి ఎంపీలను ప్రధాని మోదీ అభినందించారు. బడ్జెట్2024-25లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు చేయడంతో.. ఏపీ బీజేపీ, టీడీపీ ఎంపీలు ప్రధాని మోదీ వద్దకు వెళ్లి ధన్యవాదాలు తెలిపారు. దీంతో వారిని దగ్గరికి తీసుకుని అభినందించారు. బీజేపీ ఎంపీ సీఎం రమేష్ భుజం తట్టి అభినందించారు ప్రధాని మోదీ. టీడీపీ ఎంపీలు రామ్మోహన్ నాయుడు, లావు శ్రీకృష్ణ దేవరాయలు లోక్‌సభలో మోదీని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

వారికి చెప్పండి ఈ విషయం..

ఈ సందర్భంగా ఎంపీలకు ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారు. బడ్జెట్‌లో ఏపీకి న్యాయం చేశామన్నారు. బయటకు వెళ్లి ప్రజలకు చెప్పండని ఎంపీలకు సూచించారు. అంతేకాదు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంకా న్యాయం చేస్తామని కూడా చెప్పండని అన్నారు ప్రధాని. దీంతో ఎంపీలు సంతోషం వ్యక్తం చేశారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సాయాన్ని ప్రజలకు వివరిస్తామని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం తోడ్పాటు అవసరం అని ప్రధానిని కోరారు ఎంపీలు. దీనికి బదులిచ్చిన ప్రధాని తప్పకుండా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

టీడీపీ ఎంపీ భరత్ మాట్లాడుతూ..

లోక్‌సభ వెలుపల టీడీపీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడారు. ఏపీకి అనేక అంశాల్లో కేంద్ర బడ్జెట్‌లో సపోర్ట్ దొరికింది ఆనందంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. అమరావతి, క్యాపిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌లో ఎప్పుడు కూడా గత వైసీపీ ఇన్ని నిధులు తెచ్చుకోలేదన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ నోబ్‌కు సపోర్ట్ చేస్తామని చెప్పారన్నారు. వైసీపీ గత ఐదేళ్లుగా అమరావతిని చంపాలని అనుకుందని.. చివరికి అది సాధ్యం కాలేదని ఎంపీ వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశామన్నారు. పోలవరం ఏపీ ప్రజల జీవనాడి అని.. దానిని పూర్తి చేస్తామని కేంద్రం చెప్పిందన్నారు. రాష్ట్రానికి అండగా నిలిచిన ప్రధాన నరేంద్ర మోదీకి.. కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు ఎంపీ భరత్.

ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ..

'దేశ ప్రజల ఆకాంక్షలను ఈ బడ్జెట్ ద్వారా నెరవేర్చే ప్రయత్నం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ దిగుబడి పెంచడంపై దృష్టి కేంద్రీకరించారు. సంక్షేమం కావాలి. తప్పదు. దాంతో పాటు ఉపాధి కల్పన కూడా కావాలి. ఉపాధి కల్పన కోసం బడ్జెట్ ప్రత్యేక దృష్టి పెట్టింది. గత ఐదేళ్లలో బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ గురించి ఇంత ఎక్కువగా మాట్లాడలేదు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనల ఫలితంగా ఇది సాధ్యపడింది. అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇవ్వడం సాధ్యపడింది. పోలవరం ప్రాజెక్టు పెరిగిన అంచనా వ్యయం ఇవ్వమని అడుగుతున్నాం. ఏపీకి పరిశ్రమలు రావాలని చెప్పగా.. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ఇచ్చారు. ఇది చాలా ఉపయోగకరం. పూర్వోదయ స్కీమ్ ద్వారా తూర్పు భారత రాష్ట్రాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ భాగం. ఇందులో అన్ని రంగాల ప్రాజెక్టులు ఉంటాయి. బడ్జెట్ ద్వారా ఏపీ ప్రజలకు కొంత ఉపశమనం దొరికింది. ఏపీ ప్రజలు కోరుకుంటున్న దిశగా ఈ బడ్జెట్ ఒక మొదటి అడుగు. ఇందుకు ప్రధాన మంత్రికి, ఆర్థిక మంత్రికి రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. ప్రతి రాష్ట్రానికి రాజధాని ఉంది. హైదరాబాద్ ద్వారా ఆ రాష్ట్రానికి ఆదాయం వస్తోంది. అలాంటి నగరం ఏపీకి లేదు. అమరావతిని గత ప్రభుత్వం ఆపేసింది. అమరావతి వల్ల రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా లాభం అని సీఎం చెప్పారు. వెనుకబాటుతనం తక్కువగా ఉన్న రాష్ట్రాలు నరేగా నిధులు ఎక్కువ తీసుకెళ్లారు. ఏపీ గత ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా విఫలమైంది.' అని ఎంపీ అన్నారు.

ఏపీ ట్రాన్స్ కో జేఎండికి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎస్ఈబీ ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

ఇబ్రహీంపట్నం (జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్ కో) జేఎండీ గా బాధ్యతలు స్వీకరించిన కీర్తి చేకూరి ను మర్యాదపూర్వకంగా కలిసి ఏపీఎస్ఈబీ ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడ లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏ.వి. కిరణ్ నాయకత్వంలోని అసోసియేషన్ నాయకులు... కీర్తి చేకూరిను దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీ ఏ వి కిరణ్ మాట్లాడుతూ... సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులందరూ ఎప్పటిలాగానే కష్టపడి పని చేస్తూ, యాజమాన్యానికి ఎల్లప్పుడు సహకరిస్తూ... సంస్థ అభివృద్ధికి పాటుపడతామని తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో నూతన జేఎండీ కీర్తి ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్టేట్ ట్రెజరర్ ఎం. సోమశేఖర్, స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ వీ.డి. సర్వేశ్వరరావు , జెన్కో ప్రెసిడెంట్ వై. కళ్యాణ్ కుమార్, ట్రాన్స్కో అధ్యక్షులు జి.జయకర్ రాయ్, సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో ఫైల్స్ దహనం కేసు.. పోలీసుల అదుపులో పెద్దిరెడ్డి అనుచరుడు

మదనపల్లె (జర్నలిస్ట్ ఫైల్) : అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దహనం కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. కుట్ర కోణంపై ఇప్పటికే నిర్ధారణకు వచ్చిన పోలీసులు.. మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రధాన అనుచరుడు, వైసీపీ నేత మాధవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరగడానికి 10 రోజుల ముందు నుంచి క్రమం తప్పకుండా మాధవరెడ్డి.. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్టు గుర్తించారు. ఫైల్స్ దహనం కేసులో అతని హస్తం ఉందని నిర్ధారించుకున్న పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పదిరోజుల పాటు వరుసగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఎందుకు వచ్చారు? ఏయే దస్త్రాలకు సంబంధించి ఎవరెవరిని కలిశారనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం.. కుట్ర కారణంగా జరిగినట్లు అన్పిస్తోందని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. పోలీసు అధికారులతో రెండు గంటల పాటు చర్చించారు. ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించాక డీజీపీ మీడియాతో మాట్లాడారు. 'ఆదివారం రాత్రి 11.30 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. అన్ని కోణాల్లో పరిశీలించాక అది యాక్సిడెంట్ కాదు, ఇన్సిడెంట్గా భావిస్తున్నాం. 22ఏ భూముల దస్త్రాలతో పాటు పలు కీలక పత్రాలున్న గదిలోనే అగ్ని ప్రమాదం జరిగింది. ఇది అనుమానాలకు తావిస్తోంద'ని వివరించారు. 'ఘటన సమాచారం ఆర్డీవో హరిప్రసాద్కు తెలిసినా కలెక్టర్కు, ఎస్పీకి సమాచారమివ్వలేదు. ఘటన గురించి తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ, పోలీసు అధికారుల అలసత్వం కనిపిస్తోంది. కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశమే లేదని ఎస్పీడీసీఎల్ అధికారులు నివేదిక ఇచ్చారు. అక్కడ వోల్టేజీ తేడాలకు అవకాశమే లేదని తేలింది. ఫోరెన్సిక్ నిపుణులూ ఇదే విషయం చెబుతున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం కిటికీ బయట అగ్గిపుల్లలు కనిపించాయి. కార్యాలయం బయట కూడా కొన్ని ఫైళ్లు కాలిపోయాయి. ఇవన్నీ అనుమానాలను పెంచుతున్నాయి' అని డీజీపీ వివరించారు.

గోదావరి ఉగ్రరూపం.. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం (జర్నలిస్ట్ ఫైల్) : గోదావరి ఉగ్రరూపంతో ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరికను మించి ప్రవహిస్తోంది. బ్యారేజ్ వద్ద వరద నీటిమట్టం 13.75 అడుగుల వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజ్ నుండి 13 లక్షల 261 క్యూసెక్కుల మిగులు జలాలు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీనితో భద్రాచలం దిగువన విలీన మండలాల నుంచి కోనసీమ వరకూ పరివాహక ప్రాంతాల ప్రజలు వరద కష్టాలు ఎదుర్కొంటున్నారు. కోనసీమ లంక గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల సరిహద్దు కనకాయ లంక కాజ్‌వే పై రాకపోకలు స్తంభించాయి. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికార యంత్రాంగం సహాయక చర్యలలో చేపడుతున్నారు. వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి కొనసాగుతోంది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిలో గోదావరి ప్రవహిస్తోంది.. 51.30 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరుకుంది. గత రాత్రి నుంచి స్వల్పంగానే గోదావరి పెరుగుతున్నప్పటికీ మూడో ప్రమాద హెచ్చరిక వచ్చే స్థాయికి వస్తుందని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే భద్రాచలం నుంచి చర్ల, వాజేడు, వెంకటాపురం వెళ్లే రహదారిపై నీళ్లు వచ్చాయి. అదే విధంగా గత మూడు రోజుల నుంచి విలీన మండలాలకు వెళ్లే రోడ్ల మీదకి నీళ్లు రావడంతో రవాణా పూర్తిగా నిలిచిపోయింది. అదే విధంగా విలీన మండలాల్లో అనేక గ్రామాల చుట్టూ గోదావరి చేరుకుంది. అయితే ఎగువ నుంచి మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ నుంచి వరద తీవ్రత కొంత తగ్గిందని సమాచారం. ఈ నేపథ్యంలో గోదావరి మరో రెండు అడుగులు పెరిగి తగ్గవచ్చు అని అంచనా వేస్తున్నారు. అయితే నిన్నటి వరకు గోదావరి దిగువన వున్న శబరి నది భారీగా పెరిగి మళ్ళీ తగ్గి గత రాత్రి నుంచి మళ్లీ పెరుగుతుంది. శబరి పెరిగితే గోదావరికి ప్రమాదకరంగా వుంటుందని ఆందోళన వ్యక్తం అవుతోంది.

కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ కు ఘనమైన వీడ్కోలు

ఆత్మీయంగా కమిషనర్‌ను సత్కరించి వీడ్కోలు పలికిన అధికారులు మున్సిపల్ కార్మికులు...

కడప (జర్నలిస్ట్ ఫైల్) : కడప నగర ప్రజల చిరకాల కోరిక అయినటువంటి మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని చాలా ప్రజాసంఘాలు పార్టీలు కడప అభివృద్ధి కోసం ఐఏఎస్ ఆఫీసర్ కోసం కోరుకునేవాళ్లు ఇదే నేపథ్యంలో కడప కమిషనర్ గా ఐఏఎస్ అధికారి నీ మొట్టమొదటిసారిగా నియమించటం చాలామంది కడప ప్రజలు సంతోషించారు కడప అభివృద్ధి జరగటానికి మంచి ప్రయత్నమే జరుగుతుందన్నారు కానీ కడప నగరంలో పెద్దపెద్ద కోడళ్ళు అభివృద్ధి జరగటానికి ఎన్నో ఏళ్లగా రోడ్ల విస్తీర్ణంలో కూడా తొలగించినటువంటి గోకుల్ లాడ్జి మాసాపేట సర్కిల్ కృష్ణ సర్కిల్ అన్నమయ్య సర్కిల్ 7 రోడ్ల సర్కిల్ అల్మాస్పేట్ సర్కిల్ అనేక సర్కిల్ అభివృద్ధి పరచటంలో కమిషనర్ సాయి చంద్ ఐఏఎస్ ఎంతో కృషి చేశారు కొంతమందికి చెడ్డవాడైనా కొంతమంది మధ్యలో చిరస్థాయిగా నిలిచిపోయారు ఇటువంటి కమిషనర్ను అతి త్వరలో వేరే శాఖకు మార్చటం చాలామందిలో బాధ కలుగుతున్నది కడప కార్పొరేషన్ లో నిరంతరం కార్మికులు తమ జీతాల కోసం ధర్నాలు చేయని రోజులంటూ లేదు కానీ ఈ కమిషనర్ వచ్చిన తర్వాత కార్మికులకు ఏ రోజే గాని ఇబ్బంది లేకుండా జీతాలు ఇవ్వడం మంచి పరిణామం అందుకే ఆ కార్మికులే ఈరోజు ఆ కమిషనర్ మంచితనాన్ని కార్మికులే సన్మానించటం వీడ్కోలు పలికి... బాధపడటం ఇలాంటి కమిషనర్ వస్తాడో రాడో అని కార్మికులు కన్నీళ్ళపర్యంతరం అవడం విశేషం

కడప అభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన కమిషనర్..

కడపలో పనిచేయడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. మున్సిపల్ కార్మికుల కృషి సేవలు జీవితంలో మరువలేను. వారి ఇంట్లో బిడ్డగా తనను భావించి పని విషయంలో ఎంత ఒత్తిడి చేసిన కార్మికుల కృషి మరువలేను. ఎక్కడ ఉన్నా మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేస్తా – కమిషనర్ హామీ.

కుప్పంలో నారా భువనేశ్వరికి.. గజమాలతో ఘన స్వాగతం

కుప్పం (జర్నలిస్ట్ ఫైల్) : కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి, కుప్పం శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి విచ్చేసిన సందర్భంగా కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వెంకటాపురం గ్రామస్తులు భారీ గజమాలతో నారా భువనమ్మకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని మహిళలు పసుపు చీరలు కట్టుకుని ఆమెకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.

కర్ణాటకలోని బెంగళూరు విమానాశ్రయం నుండి రోడ్డుమార్గం ద్వారా కుప్పం నియోజకవర్గంలోకి ప్రవేశించినప్పటి నుండి భువనేశ్వరికి అడుగడుగునా టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా శోలిశెట్టిపల్లి, 64-పెద్దూరు, గసికపల్లి గ్రామాల్లోని ప్రజలు ఘన స్వాగతం తెలిపారు. అక్కడ నుండి పెద్దూరులో మహిళలు, పాఠశాల విద్యార్థులు నారా భువనేశ్వరికి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ప్రేమగా దగ్గరకు తీసుకుని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆమె సూచించారు. అలాగే విద్యార్థులకు చాక్లెట్లు అందించి, వారితో సరదాగా ఫోటోలు దిగారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఏపీ ప్రభుత్వం రెండు కీలక బిల్లులను శాసనసభ ముందుకు తీసుకొచ్చింది. ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభలో ప్రకటన చేశారు. తెలుగులోనే ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించడాన్ని సభ్యులు అభినందించారు.

కృష్ణమ్మ పరవళ్లు.. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. జూరాల జలాశయం నుంచి లక్షా 75 వేల క్యూసెక్కులకు పైగా వరద నీటిని దిగువకు విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం నాటికి 1,50,900 క్యూసెక్కుల వరద ప్రవాహం శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. ఔట్ ఫ్లో నిల్‌గా ఉంది. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 840.10 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 62.0510 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాలలో ఎలాంటి విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదు. ఇంకా రెండు రోజుల్లో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చే అవకాశం ఉంది.

జర్నలిస్ట్ ఫైల్
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా.. సకాలంలో పేపరు అందడం లేదా.. సంప్రదించండి - 7661805968
అతితక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరుమార్పు, లీగల్ ప్రకటనలకు... సంప్రదించండి - 7416812467

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467